



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 20-03-2021 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 162 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అతి విశ్వాసం పనికిరాదు

## తిరుపతి ఉపఎన్నికపై మంత్రులతో సీఎం సమీక్ష




అమరావతి: తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక విషయంలో అతి విశ్వాసం పనికిరాదని.. అందరూ సమన్వయం చేసుకుంటూ ఎంపీ అభ్యర్థి డా. గురుమూర్తిని మంచి మెజార్టీతో గెలిపించాలని వైకాపా అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా నేతలు కష్టపడి పనిచేయాలని సూచించారు. తిరుపతి లోక్‌సభ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇంఛార్జ్‌గా ఒక మంత్రి, అదనంగా ఒక ఎమ్మెల్యే ఉంటారని వెల్లడించారు. తిరుపతి ఉప ఎన్నికపై మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, పేర్ని నాని, కొడాలి నాని, అనిల్‌కుమార్ యాదవ్, ఆదిమూలపు సురేష్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమీక్షించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి డా. గురుమూర్తిని నేతలకు సీఎం పరిచయం చేయించారు. దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా ఫలితాలు ఉండాలని, ఇందుకు తగిన విధంగా కార్యాచరణ రూపొందించాలని పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సీఎం సూచించారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనే విషయాన్ని గడపగడపకూ వెళ్లి వివరించాలని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇదే స్థాయి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించనున్నట్లు ప్రజలకు చెప్పాలన్నారు.

# జివిఎంసి అభివృద్ధికి సూచనలు అందించండి

## - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం, జివిఎంసి సమావేశ మందిరంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక గృహిణిగా ఉండి నేడు మేయర్ లాంటి ఉన్నత పదవి స్థాయికి ఎదగడానికి తోడ్పాటు అందించిన వారందరికి ఆమె కృతజ్ఞతలు తెలియ చేసారు. ముఖ్యంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి జీవితాంతం ఋణపడి ఉంటానని, రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు వి. విజయసాయి రెడ్డి, ఎం.వి.వి.సత్యనా రాయణ, సత్యవతి మరియు శాసన మండలి సభ్యులు, ఇతర వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మరీ ముఖ్యంగా, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, నగర అభివృద్ధికి కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారుల సహాయ సహాకారాలతో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు సవివరంగా సమాధానం చెప్పారు.

# సీఐడీ విచారణకు హాజరైన ఎస్సీ రైతులు

అమరావతి: రాజధాని అసైన్డ్ భూముల కేసులో సీఐడీ విచారణ వేగవంతం చేసింది. రాజధానిలోని అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి అక్రమాలు జరిగాయంటూ నమోదు చేసిన కేసులో పలువురు రైతులను సీఐడీ అధికారులు ప్రశ్నించారు. తుళ్లూరు మండలం మందడంకు చెందిన కొంత మంది ఎస్సీ రైతులను తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారు. ఈ మొత్తం ప్రక్రియను వీడియో తీశారని రైతులు తెలిపారు. అమరావతిలోని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చామని, ఎవరూ తమను బలవంతం చేయలేదని సమాధానం ఇచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఇందులో ఎవరి బలవంతం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారం సైతం అందిందని చెప్పారు.

గతంలో సీఆర్డీఏ కమిషనర్‌గా పనిచేసిన చెరుకూరి శ్రీధర్‌ను సైతం సీఐడీ అధికారులు ప్రశ్నించారు. విజయవాడ సీఐడీ కార్యాలయంలో దాదాపు గంటపాటు విచారణ కొనసాగింది. చెరుకూరి శ్రీధర్ ప్రస్తుతం బాపట్లలోని హెచ్‌ఆర్డీ సెంటర్‌లో సంయుక్త డైరెక్టర్‌గా ఉన్నారు.

# బెదిరింపులకు భాజపా భయపడదు

## రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు




తిరుపతి: వైకాపా నేతల బెదిరింపులకు భాజపా భయపడదని.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. తిరుపతిలోని లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో సోము మాట్లాడారు. వైకాపా దౌర్జన్యాలను ఎదుర్కోగల ధైర్యం భాజపాకు మాత్రమే ఉందన్నారు. ప్రలోభాలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడకుండా వైకాపా ఏ ఎన్నికల్లోనైనా విజయం సాధించిందా? అని ప్రశ్నించారు. కొంతమంది ప్రభుత్వాధికారులు వైకాపా కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి అజెండాగా తిరుపతి ఉపఎన్నికకు జనసేనతో కలిసి ప్రచారం నిర్వహిస్తామని.. ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమా లతోనే ప్రజల్లోకి వెళ్తామని ఆయన వెల్లడించారు.

# రాష్ట్రాలపై పంటల బీమా సబ్సిడీ భారం

## రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకం కింద రైతు చెల్లించే ప్రీమియం సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వ వాటా తగ్గించినందు వలన రాష్ట్ర ప్రభుత్వాలపై కొంతమేర భారం పడుతున్న విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అంగీకరించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ పంటల బీమా ప్రీమియం చెల్లింపులో కేంద్ర వాటా తగ్గించడానికి కారణాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ వాటా తగ్గినందున ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మోయవలసి వస్తోందని పరోక్షంగా తెలిపారు. కొన్ని పంటలు పండించే ప్రాంతాల ఎంపికలో లోపాలు, వాతావరణానికి అనువుగా లేని పంటల సాగు, పంట దిగుబడులకు సంబంధించిన పక్కా సమాచారం నమోదుకాకపోవడం వంటి కారణాల వలన పంటల బీమా ప్రీమియం రేట్లు అధికంగా ఉన్నట్లు చెప్పారు.

పంటల బీమా కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ యోజనతోపాటు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలులో ఉన్నాయి. వీటి ద్వారా ఈశాన్య రాష్ట్రాల రైతులు పంటల బీమా కోసం చెల్లించే ప్రీమియంలో 90 శాతం, ఇతర రాష్ట్రాలలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కింద చెల్లిస్తుంది. అయితే 2020 ఖరీఫ్ సీజన్ నుంచి బీమా ప్రీమియంలో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ వాటాను సాగునీటి వసతిగల ప్రాంతాలు లేదా పంటలకు 25 శాతం, సాగునీటి వసతి లేని పంటలు లేదా ప్రాంతాలకు 30 శాతం తగ్గించినట్లు మంత్రి తెలిపారు. దీని వలన ఈ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రాలపై కొంత ఆర్థిక భారం పడుతున్న విషయం వాస్తవమేనన్నారు. అయితే బీమా ప్రీమియం రేట్లు అత్యధికంగా ఉండటానికి కారణాలను తెలుసుకోవడానికి, పంట దిగుబడులకు సంబంధించి కచ్చితమైన సమాచారం సేకరించే అవకాశం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట మార్పిడిపై రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వగలిగే అవకాశం పంటల బీమా పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాలకు కలుగుతుందని మంత్రి చెప్పారు. వివిధ రైతు సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిగణలోనికి తీసుకుని 2020 ఖరీఫ్ సీజన్ నుంచి పంటల బీమాపై నిర్ణయించుకునే అధికారం రైతులకే కల్పించినట్లు ఆయన తెలిపారు.

## కడప-మడగట్ట రైల్వే లైన్‌కు నిధుల కొరత

న్యూఢిల్లీ : 268 కిలోమీటర్ల కడప-బెంగుళూరు కొత్త రైల్వే లైన్‌లో భాగంగా చేపట్టిన కడప-మడగట్ట రైల్వే లైన్ నిర్మాణం నిధుల కొరత కారణంగా నిలిచిపోయినట్లు రైల్వే మంత్రి శ్రీ పియూష్ గోయల్ శుక్రవారం రాజ్యసభకు తెలిపారు. వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల పరిధిలోకి వచ్చే ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి 3038 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. 2020 వరకు ఈ రైల్వే లైన్ ప్రాజెక్ట్ కోసం 351 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్ట్‌లో 50 శాతం ఖర్చును భరించడానికి 2006 నవంబర్ 15న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఆమోదం తెలిపిన మీదట కడప నుంచి మదనపల్లి మీదుగా బెంగుళూరుకు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే శాఖ అంగీకరించినట్లు మంత్రి తెలిపారు. అయితే ఈ ప్రాజెక్ట్‌లో తన వాటా కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకు 132.39 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించింది. ఆ తర్వాత నుంచి ఎలాంటి చెల్లింపులు చేయకపోవడంతో ప్రాజెక్ట్






# ఎ.పి.ఐ.ఐ.సి., ఎన్.ఎ.ఒ.బి.ల భూ సేకరణ వేగవంతం

## జాయింట్ కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి



విశాఖపట్నం : జిల్లాలో ఎ.పి.ఐ.ఐ.సి., ఎన్.ఎ.ఒ.బి.ల కొరకు చేపట్టిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో భూసేకరణ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎ.పి.ఐ.ఐ.సి.నకు సంబంధించి రాజయ్యపేట, వేంపాడు, చందనాడ, డి.ఎల్.పురం గ్రామమునకు పెండింగ్ లో ఉన్న భూ సేకరణ విషయము మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు.

అవసరమైనచోట గ్రామ సభలు నిర్వహించి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ, ఆర్. ఆర్ ప్యాకేజి అంశములు పరిష్కరించాలన్నారు. ఎన్.ఓ.బి. ప్రాజక్ట్ నకు సంబంధించి పెండింగ్ ఆర్.ఆర్ ప్యాకేజి అంశములు ఏప్రిల్ 15తేది లోగా పూర్తి చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపికకు అనగా రెవిన్యూ, మత్స్యశాఖ, ఎన్.ఎ.ఓ.బి, తదితర శాఖల అధికారులతో బృందాలు వేసి అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని సూచించారు.

ఈ సమావేశంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ఎన్.మౌర్య, అనకాపల్లి, ఆర్.డి.ఓ సీతారామారావు, విశాఖపట్నం, ఎ.పి.ఐ.ఐ.సి. , స్టీల్ ప్లాంట్, ఎన్.హెచ్.16, ఎన్.ఎ.ఓ.బి.ల

ప్రత్యేక ఉప కలెక్టర్లు, నక్కపల్లి, రాంబిల్లి, ఎస్. రాయవరం, తహసిల్దార్లు, విద్యుత్ శాఖ, ఆర్.బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యాన ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం: జిల్లాలో పండిస్తున్న ఉద్యాన ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ కల్పించడం కోసం ప్రభుత్వంతో మాట్లాడి కిసాన్ రైలును ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ కొబ్బరి రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కొబ్బరి ఉత్పత్తి కమిటీలు, రైతులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన రైతులు పండిస్తున్న పంటలకు మెరుగైన మార్కెట్ కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మాట్లాడి కిసాన్ రైలును ప్రారంభించిందని అన్నారు. తొలిసారిగా మన రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో కిసాన్ రైలును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కిసాన్ రైలులో ఉద్యాన పంటలు, పండ్లు, కూరగాయలు, పూలు రవాణా చేయవచ్చని చెప్పారు. లారీ లాంటి వాహనాలలో అయితే ఖర్చు ఎక్కువ, సమయం అధికంగా అవుతుందని, కిసాన్ రైలు ద్వారా తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో మంచి గిట్టుబాటు ధర లభించనుందని కలెక్టర్ గుర్తుచేసారు. సరైన గిట్టుధర లేక ఇబ్బంది పడుతున్న పండ్లు, కూరగాయల రైతులకు ఇది ఊరటగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. కొబ్బరి పంటతో పాటు పలు ఉద్యాన పంటలకు జిల్లా ప్రసిద్ధి చెందిందని, వాటిని కిసాన్ రైలు ద్వారా మార్కెట్ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. దీనిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తొలుత కొబ్బరి ఉత్పత్తి కమిటీలతో మాట్లాడి పలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ దీనిపై పునరాలోన చేసి సరైన నిర్ణయం తీసుకోవాలని సంఘాలను, రైతులను, అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ.పి.యం.ఐ.పి పథక సంచాలకులు ఏ.వి.యస్.వి.జమదగ్ని, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు పి.యల్.ప్రసాద్, టెక్కలి సహాయ సంచాలకులు ఆర్.వి.వి.ప్రసాద్, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఏ.పి.మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ కె.యు.పి.రమణి, ఉద్యానవన అధికారులు ఎం.అనూష, పి.స్వాతి, సిహెచ్.చంద్రశేఖరరావు, పి.ప్రసాద్, సిహెచ్.శంకరరావు, పి.మాధవీలత, కొబ్బరి ఉత్పత్తి కమిటీల అధ్యక్షులు జి.రాజు, బి.మోహనరావు, బి.వెంకటేశ్వరరావు, ఎ.శివాజీ, బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కడప-మడగట్ట రైల్వే లైన్‌కు నిధుల కొరత

పనులు నిలిపివేసినట్లు మంత్రి చెప్పారు. ఈ కొత్త రైల్వే లైన్ కింద ఇప్పటి వరకు కడప-పెండ్లిమర్రి సెక్షన్‌లో 21.3 కిలోమీటర్ల మేర మాత్రమే రైల్వే లైన్ నిర్మాణం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా కింద మిగిలిన సొమ్ము చెల్లించిన తర్వాత మాత్రమే ప్రాజెక్ట్ పనులను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# హౌసింగ్ ఋణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించండి

## - జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎ.పి. టిడ్కో వారు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఋణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలని జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి .ఎస్ బ్యాంకు ప్రతినిధులను కోరారు. ఈ విషయమై జివిఎంసి సమావేశ మందిరంలో శుక్రవారం, ఎ.పి.టిడ్కో మేనేజింగ్ డైరక్టరు సి.హెచ్. శ్రీధర్, ఎస్.బి.ఐ. డి.జి.ఎం. రంగారాజన్ తో కలసి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో 24,192 గృహాలను నిర్మిస్తున్నామని, అందులో 22,936 గృహాలను నాన్ స్లమ్ పరిధిలోను, 1256 గృహాలు స్లమ్ ఏరియాలోనూ నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం 300 చ. అడుగుల విస్తీర్ణం గల గృహాన్ని ఒక రూపాయికే లబ్ధిదారునికి అందిస్తామని, 365చ. అడుగుల విస్తీర్ణం గల గృహాల మంజూరుకు లబ్ధిదారుని వాట రూ.25,000.00లతో పాటు బ్యాంకు ఋణం రూ.3,15,000.00లు, 430 చ. అడుగుల విస్తీర్ణం గల గృహానికి లబ్ధిదారుని వాట రూ.50,000.00లతో పాటు బ్యాంకు ఋణం రూ.3,65,000.00లు చెల్లించవలసి ఉంటుందని కమిషనర్ బ్యాంకర్లకు వివరించారు. అనంతరం, ఎ.పి. టిడ్కో మేనేజింగ్ డైరక్టరు సి.హెచ్. శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకానికి బ్యాంకర్లు సహాయ సహకారాలు అందించి లబ్ధిదారులకు ఋణాలను మంజూరు చేసినచో, గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు గృహాలను అందించుటకు అవకాశం గలదని బ్యాంకర్లకు తెలిపారు. బ్యాంకు ఋణాల మంజూరుకై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి బ్యాంకర్లకు సహాయ సహకారాలు అందించటానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. ఋణ మంజూరు విషయం లో ఎటువంటి సమస్యలు ఉన్నట్లయితే వాటిని తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం ద్వారా పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని బ్యాంకర్లకు హామీ ఇచ్చారు.

ఇంకా, ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి. ఆషాజ్యోతి, ఎస్.బి.ఐ., డి.జి.ఎం. రంగరాజన్, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ గృహ ఋణాల మంజూరుకు తగు సూచనలు చేసారు.

ఈ సమావేశంలో జివిఎంసి అందరు జోనల్ కమిషనర్లు, ఎ.పి. టిడ్కో పర్యవేక్షక ఇంజినీరు మరియు సిబ్బంది, ఎ.పి.డి.లు, సి.ఓ.లు జివిఎంసి పరిధిలో గల 40 బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజేశ్వరికి ఆర్థిక సహాయం అందజేత



శ్రీకాకుళం : అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టర్, ఆమదాలవలసకు చెందిన బుడుమూరు రాజేశ్వరికి సమాచార పౌరసంబంధాల శాఖలో అవుట్ సోర్సింగ్ లో పౌరసంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆర్.రామ మూర్తి సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో శుక్రవారం 25 వేల రూపాయల చెక్కును అందజేసారు. అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న రాజేశ్వరి ఆర్థిక పరిస్థితి రీత్యా వివిధ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని వదులుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన మూర్తి తన ఒక నెల వేతనం రూ.25 వేలును ఆర్థిక సహాయంగా అందజేసి ఉదారతను చాటారు. అంతర్జాతీయ పోటీల్లో రాజేశ్వరి పాల్గొనాలని, విశ్వ విజేతగా నిలిచి శ్రీకాకుళం జిల్లాకు ఖ్యాతి తేవాలనే ఆకాంక్షతో సహాయం అందించినట్లు మూర్తి తెలిపారు. క్రీడలు అంటే అమితమైన ఆసక్తి అని స్వయంగా పాల్గొనలేక పోయినప్పటికి జిల్లా నుండి క్రీడా దిగ్గజాలు పాల్గొంటున్నారనే ఆనందం కలుగుతుందని ఆయన అన్నారు. ఆర్థిక పరిస్థితులు క్రీడా కారుల భవితకు అడ్డుకారాదని ఆయన పేర్కొంటూ ఎంతో మంది ఉదారత కలిగిన వ్యక్తులు జిల్లాలో ఉన్నారని వారు ముందుకు వచ్చి రాజేశ్వరి వంటి వారిని ప్రోత్సహించాలని కోరారు. వెయిట్ లిఫ్టింగు క్రీడాకారిణిగా రాజేశ్వరి అంతర్జాతీయ స్థాయిలో 2 బంగారు పతకాలు సాధించారు. తాష్కెంటులో జరిగిన జూనియర్ ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగు, జర్మనీలో జరిగిన సీనియర్ ఉమెన్ గ్రాండ్ ఫిక్స్ టోర్నిలో బంగారు పతకాలు సాధించగా, జాతీయ స్థాయిలో 10 బంగారు పతకాలు, రాష్ట్ర స్థాయిలో 15 బంగారు పతకాలు, జిల్లా స్థాయిలో 30 వరకు బంగారు పతకాలు సాధించారు. తండ్రి చనిపోగా తల్లి కూలీ పనులను చేస్తూ ఇంటిని పోషిస్తుంది. రాజేశ్వరితో పాటు ప్రతిభాసామర్థ్యాలు కలిగిన క్రీడాకారులు, విద్యార్థులను ప్రోత్సహించుటకు కొంత మంది ముందుకు రావాలని కోరుకుందాం.

# జర్రెల సర్పంచ్ వంతాల లలిత అకాల మరణం ప్రజలకు తీరనిలోటు..

విశాఖపట్నం : ముంచంగిపుట్టు మండలం, జర్రెల సర్పంచ్ శ్రీమతి వంతాల లలిత గురువారం సాయంత్రం అస్వస్థకు గురై గుండెపోటు రావడంతో ముంచంగిపుట్టు ఆసుపత్రికి హుటాహుటిన తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీనితో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కామ్రేడ్ లలిత అకాల మరణం స్థానిక ప్రజలకు, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. లలిత గతంలో 5 సం॥ల పాటు సర్పంచ్‌గా వున్నారు. ప్రజాసేవలో అంకితమై ప్రజల అభిమానాన్ని పొందారు. తిరిగి ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండవ సారి సర్పంచ్‌గా గెలుపొందారు. దీనినిబట్టి ఆ పంచాయితీలో ఆమె ప్రజా సమస్యలమీద ఎంతగా కృషి చేశారో అర్థమౌతుంది. అట్లాగే ఆమె భర్త లైకోన్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. లలిత మరణం ఆ కుటుంబానికి తీవ్రమైన లోటు. గిరిజన పోరాటాలల్లోను, ప్రజా ఉద్యమాల్లోను చురుకుగా పనిచేసింది. ఆమె మరణంపట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ నరసింగరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర కామ్రేడ్ లలిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గుడివాడలతీష్ అనూషను కలిసిన అపనఇండేన్ గ్యాస్ బృందం

దుశాలువాతోస త్కరించిన పరవాడ అపనఇండేన్ గ్యాస్ సభ్యులు



పరవాడ : ఇటీవలే విశాఖపట్నం మున్సిపాల్ ఎన్నికల్లో 68వ వార్డు కార్పోరేటర్ గా 4230 అత్యదిక ఒట్లు మెజార్టితో గెలిపొంది చరిత్ర సృష్టించిన గుడివాడ లతీష్ అనూషను పరవాడ అపన ఇండేన్ గ్యాస్ సభ్యులు పుష్పగుచ్చము అందజేసి మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పరవాడ అపన ఇండేన్ గ్యాస్ మేనేజర్ ఎ.నర్సింగ్ రావు, అపన ఇండేన్ గ్యాస్ సిబ్బంది బొండా శ్రీనువాసురావు, బొండా రాము తథితర్లు పాల్గోన్నారు.

# 46 వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ కి అభినందనలు తెలుపుతూన్నా కస్తురినగర్ వాలంటిర్లు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 46 వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ కి అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలే బోకెతో, శాలువాతో సత్కకరించి కేక్ కటింగ్ చేసి శుభకాంక్షలు తెలియజేసిన ,కస్తురినగర్ సచివాలయం వాలంటీర్లు శుభకాంక్షలు తెలిజెసారు ఈ యొక్క కార్యక్రమంలో 46 వ వార్డు కస్తురినగర్ సచివాలయం వాలంటిర్లు పాల్గోన్నారు.

# ముస్లిం మైనార్టీలకు వైసీపీ లోనే ప్రాధాన్యత



మర్రిపాలెం : 53 వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాదించిన బర్కత్ అలీ కి జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ అల్ ఖాదిర్ ప్రాంగణంలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు .

ఈమేరకు ప్రాంగణంలో

శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. .కార్యక్రమంలో బాగంగా మస్జిద్ కమీటీ సభ్యులు పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్బంగా కమీటీ సభ్యులు మాట్లడుతూ ముస్లిం మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించే విధంగా వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అబినందనీయమని అన్నారు. అలాగే కార్పోరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ .జగన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు .

# రావాడలో మెడికల్ క్యాంపునకు విశేషస్పందన




పరవాడ : పరవాడ మండలమురావాడ గ్రామ పంచాయతీ లో ఎన్టీపిసి పొల్యూషన్ హరావారుమెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటూరు సన్యాసి నాయుడు (సర్పంచ్), వియ్యపు చిన్నా పాలుగొన్నారు.ఈమెడికల్ క్యాంపుకు విశేషస్పందన లభించింది.70మందికిపరిక్షీలుజరిపి వారికి కావల్సిన మందులును అందజేసారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సత్య (ఎండీ)ఢిల్లీ,ఎన్ కుమార్ (రీసెర్చ్ ఆఫీసర్) ,స్వీతనక్ కుమార్ మరియు వైస్ ప్రెసిడెంట్ కావలి అప్పలరాజు,కూంద్రపుశ్రీను,మోటూరుహరి బాబు, కావలినానిబాబు, మోటూరు సూరిబాబు, మరిసాఅప్పలరాజు, గ్రామవాలెంటర్సీ,ఎఎన్ ఎమ్స్ తథితర్లు పాల్గోన్నారు.

# వార్డు ప్రజానీకానికి కృతజ్ఞతలు..

## విజయోత్సవ ర్యాలీలో 31 వ వార్డు కార్పోరేటర్ వానపల్లి రవికుమార్



విశాఖపట్నం:- నాపై నమ్మకముంచి నన్ను గెలిపించిన వార్డు ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని 31 వ వార్డు టీడీపీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ అన్నారు. 31 వ వార్డు కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం వార్డు పరిధిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

గాజులవీధిలో ప్రారంభమైన ర్యాలీ స్ప్రింగ్ రోడ్, పోలీస్ బ్యారేక్స్, సూర్యభాగ్,సరస్వతీ పార్క్, కనకలదిబ్బ, ఎల్లమ్మ తోట, చాకలివీధి,కృష్ణగార్డెన్స్, డాబాగార్డెన్స్ మెయిన్ రోడ్, లాలితకొలనీ,అమ్మోరువీధి తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తీన్ మార్ శబ్దాలు చేసుకొంటూ, మందుగుండు సామగ్రి కాల్చుతూ, అభిమానుల కేరింతలు, డ్యాన్సుల నడుమ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది.మహిళలు హారతులు పట్టి బ్రహ్మరథం పలికారు.

ఈ సందర్భంగా వానపల్లి రవికుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చి ఓటర్లు నాకు పట్టం కట్టారని, వారు నా మీద ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటు పార్టీ ఆదేశాలనుసారం వార్డు పురోభివృద్ధికి కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.జీవీఎంసీ పరిధిలో 31 వ వార్డును అత్యుత్తమ వార్డుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. వార్డులో నెలకొన్న అపరికృత సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మంచి నీటి సరఫరా పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయని వాటి స్థానంలో నూతనంగా డిజిటల్ పైపులైన్లు వేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజానీకానికి అందుబాటులో ఉండేవిదంగా అధునాతన వసతులతో కూడిన కళ్యాణమండపం నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలే బోకెతో ,శాలువాతో సత్కకరించి కేక్ కటింగ్ చేసి శుభకాంక్షలు తెలియజేసిన కప్పరాడ సచివాలయం వాలంటీర్లు

46 వార్డు కార్పొరేటర్ కటుమూరి సతీష్ కి అభినందనలు తెలుపుతూన్నా

## మాదుసూదన్ నగర్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు



అక్కయ్యపాలెం : గ్రేటర్ విశాఖ 46 వార్డు కార్పొరేటర్ కటుమూరి సతీష్ కు అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలే బొకెతో ,శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేసిన , మాదుసూదన్ నగర్ సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు శుభకాంక్షలు తెలిజెసారు. ఈ యొక్క కార్య క్రమంలో సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు పాల్గోన్నారు.

## డెమెన్షియా పై గీతం వెబ్‌నార్

సాగర్‌నగర్ : వయోవృద్ధులలో వయుస్సు పరంగా వచ్చే చిత్త వైకల్యం (డెమెన్షియా) పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో అప్లైడ్ సైకాలజీ విభాగం "డెమెన్షియా పై అవగాహన " పేరిట జాతీయ స్థాయిలో వెబ్‌నార్‌ను శుక్రవారం నిర్వహించింది. డెమెన్షియా కేర్ నిపుణుడు, సిల్వర్ ఇన్నింగ్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు శైలేష్ మిశ్రా ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెమెన్షియా అనేది వయస్సు పరంగా వచ్చే ఓ మార్పు తప్ప మానసిక రోగం కాదన్నారు. శారీరకంగా కొద్ది పాటి వ్యాయామం, ఆరోగ్యపు అలవాట్లు, మెదడును చురుకుగా ఉంచడం, ద్వారా డెమెన్షియా రాకుండా చూసుకోవచ్చునన్నారు. జారంటాలజీని ఒక కోర్సుగా అభ్యసించే వారికి భవిష్యత్తులో మంచి ఉపాది అవకాశాలు ఏర్పడుతాయన్నారు. కార్యక్రమానికి గీతం అప్లైడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిధి మిశ్రా సంధానకర్తగా వ్యవహరించారు.

## బర్కత్ అలీ కి డిప్యూటీ మేయర్ గా ఆవకాశం కల్పించాలి



కంచరపాలెం : కార్పోరేషన్ ఎన్నికల్లో జీవీఎంసీ 53 వ వార్డు వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన బర్కత్ అలీ కి డిప్యూటీ మేయర్ గా అవకాశం కల్పించాలని డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ అల్ ఖాదిర్ సభ్యులు కోరారు. ఈమేరకు 53 వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాదించిన బర్కత్ అలీ కి జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ అల్ ఖాదిర్ ప్రాంగణంలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా మస్జిద్ కమీటీ సభ్యులు పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు.

ఈసందర్బంగా కమీటీ సభ్యులు మాట్లడుతూ ముస్లిం మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించే విధంగా వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అబినందనీయమని అన్నారు. అలాగే కార్పోరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించి నందుకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా రాజకీయలకు అతితంగా బర్కత్ అలీ వ్యక్తి గతంగా అనేక సేవ కార్యక్రమాలు చేపడుతూ స్థానికుల మన్ననలు పొందరని అటువంటి వ్యక్తికి డిప్యూటీ మేయర్ గా ఆవకాశం కల్పించాలని ముస్లిం సోదరులు కోరారు.

కార్యక్రమంలో బాగంగా ముస్లిం సోదరులు , ముస్లిం మహిళలు ప్లకార్డ్స్ తో బర్కత్ అలీ కి డిప్యూటీ మేయర్ గా ఆవకాశం కల్పించాలని కోరుతూ నినాదాలు చేసారు. కార్యక్రమాన్ని మస్జిద్ కమీటీ అద్యక్షులు మున్న , ఉపాధ్యక్షులు చోటు పర్యావేక్షించారు కార్యక్రమంలో నగర సహాయక కార్యదర్శి నాజిమ్ అబ్బాస్ , నబి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గున్నారు .

## శ్రీ శ్రీ సాయి సరిగమప వేసవి శిక్షణా శిబిరాలు

- భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు స్త్రీ పాత్ర, మాతృస్వామిక వ్యవస్థ పై అవగాహన
- సమాజంలో మార్పు కోసమే ఈ ప్రయత్నం
- శ్రీ శ్రీ సాయి సరిగమప వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి





సీతమ్మధార : శ్రీ శ్రీ సాయి సరిగమప లలిత కళాతోరణం ఉచిత వేసవి శిక్షణాకార్యక్రమాలలో భాగంగా స్టానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఈనాడు సీతమ్మ ధార నందు విధ్యార్థులకు భారాతీయ సం స్కృతి సంప్రదాయం స్త్రీల పాత్ర... మాతృ స్వామిక వ్యవస్థ...అమ్మ గొప్పతనం వంటి సంస్కృతి, సంప్రదాయాలను విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు వక్రుత్వము..డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది..ముత్యా సుబ్రమణ్యం విశ్రాంత ఆంధ్రర బ్యాంక్ మేనేజర సులభ పద్దతిలో గుణించడం ఎలా మొదలగు విషయాల మీద విధ్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

పిరమిడ్ ధ్యాన పద్దతిని పి.వి రమణమ్మ సవివరంగా వివరించడం జరిగింది. శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమంలో భాగస్వామ్యం వహించిన వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామని హర్షవల్లి తెలియజేశారు.

## నక్కవానిపాలెంలోసిసిరోడ్డుకుశంకుస్దాపన

- ముఖ్యఅతిథిగా సర్పంచ్ పల్లా నాగమణి



పరవాడ : పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ నక్కవానిపాలెంలో పాతచింతచెట్టు దగ్గరనుండి స్కూల్ బిల్డింగ్ వరకు ఎన్ అర్ జియస్ నిదులు నుండి సిసిరోడ్డుకు శుక్రవారం శంకుస్దాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదముషిడివాడ సర్పంచ్ పల్లానా గమణి హజరై అమె చేతులు మీదగా శంకుస్దాపన చేసారు. అనంతరము అమె మాట్లడుతూ గ్రామాభివృద్దీ వైసిపితోనే సాద్యపడతుందనీ ఈ సందర్భంగా అమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కబడ్డీ అప్పారావు, ఒమ్మిఅర్జున్ , యలమర్తిబుజ్జి(లెజండ్), పల్లా రామునాయుడు, కంట్రాక్టర్ నర్సింగ్ రావుతధితర్లు పాల్గోన్నారు.

## చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆజాది కా అమృత్ మహొత్సవం

స్వాతంత్ర్యోద్యమంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- వైస్ ప్రిన్సిపాల్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి



చోడవరం: - పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆజాది కా అమృత్ మహొత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ మహొత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమం లో అమరవీరుల త్యాగాలు మరువలేనివని, భావితరాలు వారి స్ఫూర్తి పొందాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమం లోని వివిధ దశలు, బ్రిటిష్ వారితో చేసిన పోరాటాలను వివరించారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆడారి అర్జున అప్పారావు, డాక్టర్ బి పద్మ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 26 భారత్ బంద్ ను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు పిలుపు




రణస్థలం : కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, రైతు సంఘాలు పిలుపుమేరకు మార్చి 26న భారత్ బంద్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పైడిభీమవరం సిఐటియు కార్యాలయంలో మార్చి 26 బంద్ జయప్రదంకై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం మొండిగా విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడానికే మొగ్గు చూపుతోందని అన్నారు. దీనికి దేశవ్యాప్త బంద్ తో తగిన సమాధానమివ్వాలని కోరారు. బ్యాంకులు, ఇన్సూరెన్స్, రైల్వేలు, ఓడరేవులు, విద్యుత్, ఆర్టీసీ, రక్షణ, ఆయిల్, గ్యాస్, విమానయానం తదితర ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తాన్ని ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ప్రజల ఆస్తులను అంబానీ, అదానీలకు దోచి పెడుతోంది. ఈ విధానాలు దేశ ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేస్తాయని తెలిపారు. ఈ విధానాలను వ్యతిరేకంగా బంద్ లో పాల్గోవాలని కోరారు. సమ్మె, యూనియన్, పనిగంటలు, సెలవులు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర హక్కులకు భంగం కలిగిస్తూ మోడీ ప్రభుత్వం కొత్త లేబర్ చట్టాలు చేసిందని అన్నారు. పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కొద్దికాలం పాటు ఉండే ఉద్యోగాలను ప్రవేశపెట్టింది. కార్మికులు, ఉద్యోగుల తొలగింపును తేలిక చేసింది. చట్టాల్లో మార్పులు చేయకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్ల ద్వారా కార్మికుల నోట్లో మట్టికొట్టే ఏర్పాటు చేసింది. ఈ చట్టాలు రద్దు చేయకపోతే కార్మికులకు భవిష్యత్ లేదు. రైతు వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మారుస్తూ మోడీ ప్రభుత్వం చట్టాలు చేసింది, రైతులు తమ పొలాల్లో కార్పొరేట్ కంపెనీల కూలీలుగా మారతారని తెలిపారు. రైతుల పంటలను కార్పొరేట్ కంపెనీలు కాజేసే అవకాశమిచ్చిందని విమర్శించారు. రిలయన్స్ కంపెనీలు ఎంతైనా ఆహార సరుకులను నిల్వ చేసుకుని అధిక ధరలకు అమ్ముకునే ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ చేసిన చట్టం రైతులకు, ప్రజలకు నష్టం. వీటి రద్దు కోరుతూ రైతులు చేస్తున్న పోరాటం 100 రోజులు దాటింది. పోరాటంలో మార్చి 5 నాటికి 248 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ మొండితనాన్ని ప్రజలు పోరాటాలతో వదలకొట్టాలని అన్నారు. కనీస మద్దతు ధర కోసం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కరోనా బారిన పడి సంవత్సరం పూర్తయింది. ఇప్పటికీ సామాన్య ప్రజల జీవితాలు కుదుటపడలేదు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ ధర్మం. కానీ దీనికి విరుద్ధంగా ప్రజలను గాలికొదిలేసి మోడీ ప్రభుత్వం అంబానీ, అదానీ సేవల్లో మునిగిపోయిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి బంద్ తో నిరసన తెలపాలని కోరారు. మార్చి 26 భారత్ బంద్ జయప్రదం చేయడానికి సమావేశాలు, సదస్సులు, సభలు, బైక్ ర్యాలీలు జరపాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సదస్సులో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల.రమణ

అరబిందో ఫార్మా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.గురునాయడు, యుబి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఇ.నారాయణరావు, జె.గంగరాజు, మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రణస్థలం మండల కార్యదర్శి వి.లక్ష్మీ సిఐటియు నాయకులు సి.హెచ్. ప్రభాకర్, ఎన్.తారకేశ్వరరావు, ఎస్.రాజాబాబు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ & ఇండస్ట్రీ (విసిసిఐ) యొక్క విజగపటం ఛాంబర్ 90 ఏళ్ళు !








విశాఖపట్నం : కామర్స్ & ఇండస్ట్రీ (విసిసిఐ) యొక్క విజగపటం ఛాంబర్ 90 ఏళ్ళు! విసిసిఐ ఈ నగరం ప్రారంభం నుండి స్థానిక పరిశ్రమ మరియు వ్యాపార సేవలో ఉంది మరియు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా వైజాగ్ను ప్రోత్సహించడానికి ప్రతి అవకాశాన్ని తీసుకుంటుంది. ఈ ముఖ్యమైన మైలురాయిని జ్ఞాపకార్థం, విసిసిఐ 'విజాగపటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కప్ అనే గోల్ఫ్ కప్‌ను ఏర్పాటు చేసింది. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్‌క్లబ్‌లో 21 వ మార్చి ఆదివారం ఆదివారం 50 మంది ఆటగాళ్ళు ఫైనల్ రౌండ్‌లో ఆడుతున్న రెండు రోజుల పాటు ఆడే ప్రత్యేక టోర్నమెంట్ ఇది. (ఇపిజిసి). ఇతర రాష్ట్రాల నుండి కొంతమంది ఆటగాళ్లను ఇపిజిసి లో ఆడటానికి ఆహ్వానిస్తారు. కొత్తగా పునర్నిర్మించిన గోల్ఫ్ కోర్సు ఇస్నోను ఇండియన్ గోల్ఫ్ యూనియన్ ఒక వర్గం ఏ గోల్ఫ్ కోర్సుగా వర్గీకరించింది. (ఐ జి యూ) ఐ జి యూ అనేది దేశంలోని గోల్ఫ్ యొక్క అత్యున్నత సంస్థ మరియు భారతదేశం అంతటా ఉన్న అన్ని గోల్ఫ్ కోర్సులు దాని పరిధిలో ఉన్నాయి. ప్రారంభ టోర్నమెంట్‌కు మా ముఖ్య అతిథి లెఫ్టినెంట్ జనరల్ అన్బు దేవరాజ్, ప్రెసిడెంట్, ఐజియు. జెన్ అన్బు ఐజియుతో ఈ నియామకాన్ని చేపట్టే ముందు ఆర్మీ సిబ్బంది వైస్ చీఫ్‌గా పనిచేశారు. విశాఖపట్నం త్రూ ఇలాంటి సంఘటనలను ప్రదర్శించాలని మరియు విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారాలను ఆకర్షించాలని విసిసిఐ భావిస్తోంది. విసిసిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశిస్తోంది. రాబోయే రోజుల్లో వైజాగ్ మరియు దాని సామాజిక మౌలిక సదుపాయాలను కూడా ప్రోత్సహిస్తుంది.

## పరిశుభ్రత తోనే మెరుగైన ఆరోగ్యం




గాజువాక : పరిసరాల పరిశుభ్రత తో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని జీ.వీ.ఎం.సీ 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ పేర్కొన్నారు. 72 వ వార్డు లోని చినగంట్యాడలో శుక్రవారం తడి చెత్త పొడి చెత్త పై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి కార్పొరేటర్ స్టాలిన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగహన కలిగి ఉండాలనీ, పరిసరాలు పరిశు భ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవన్నారు. గాజువాక జోన్ - 6 శానిటేషన్ సిబ్బంది తడి చెత్త, పొడి చెత్త పై ప్రజల్లో అవగాహనా కల్పించేం దుకు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం లో ఎన్నో ఉపయోగాలున్నాయని ఆయన అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా ర్యాలీ ని స్టాలిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వై.తాతా రావు, శానిటరీ కార్యదర్శులు పి.శివకుమార్, పి.చిట్టి, సత్యవేణి, వీ.మహేష్, చినగంట్యాడ గ్రామా పెద్ద సిరసపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



అచ్యుతాపురం : వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అదనపు ఎస్ఐ బి అంజిబాబు అన్నారు . శుక్రవారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో వాహన తనిఖీలు నిర్వహించారు . ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ సరియైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు . ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మట్ ధరించాలని . కారు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు .

# విజయభాను

## సంపాదకీయం

### రైతు ఆదాయం రెట్టింపు ఎలా?

వ్యవసాయ రంగానికి 2021- 22 కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిన తీరుకు- రైతుల ఆదాయం పెరుగు దలకు ఏమాత్రం పొంతన కనబడటంలేదు. వ్యవసాయరంగానికి కేటాయించిన బడ్జెట్ గత సంవత్సరంతో పోలిస్తే 8శాతం తగ్గింది. వ్యవసాయరంగ అభివృద్ధికి ఏ ప్రత్యేక పథకాలను ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్ రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడంలో సహాయపడగలదా?

దేశంలోని మొత్తం శ్రామికుల్లో దాదాపు 45 శాతం మంది వ్యవసాయరంగంలో పనిచేస్తున్నప్పటికీ ఇది ఉత్పాదకత అతి తక్కువగా ఉన్న రంగాలలో ఒకటి. మన దేశపు రైతులు ప్రధానంగా నైరుతి రుతుపవనాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దేశంలో వ్యవసాయయోగ్యమైన భూమిలో 49 శాతానికే నీటి వసతి ఉంది. ఇలాంటి స్థితిలోనూ దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయానిదే కీలకపాత్ర. భారీ అనిశ్చితులు, నష్టాలతో వ్యవసాయం, అనుబంధ రంగాల జి.వి.ఎ. (గ్రాస్ వ్యాల్యూ యాడెడ్- స్థూలవిలువ) వృద్ధి అస్థిరంగా మారింది. అయినప్పటికీ 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం.. దేశ ఆర్థికరంగం మొత్తం జి.వి.ఎ. 7.2 శాతం తగ్గగా వ్యవసాయరంగం జి.వి.ఎ. స్వల్ప పురోగతిని సాధించింది. అయితే ఈ వృద్ధి రైతుల ఆదాయాలు పెంచేందుకు దోహదపడే అవకాశం ఏమాత్రంలేదు.

స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి.)లో వ్యవసాయం వాటా 20 శాతం దాటడం గత పదిహేడేండ్లలో ఇదే మొదటిసారి. 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం ఈ ఏడాది జి.డి.పి. పనితీరులో వ్యవసాయ రంగం ఒక్కటే ఆశావహమైన రంగంగా నిలిచింది. 2020-21లో ఇతర అన్ని రంగాలూ దారుణమైన నష్టాలను చవిచూసినప్పటికీ ఎటువంటి కష్టనష్టాలకైనా ఎదురొడ్డి నిలిచే రైతుసోదరుల నిబ్బరమే వ్యవసాయరంగం 3.4 శాతం పురోగతి సాధించేలా చేసింది. 2021-22 బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపుల అంచనా రూ.1.23 లక్షల కోట్లు. 2020-21లో ప్రాథమిక బడ్జెట్ అంచనా రూ.1.34 లక్షల కోట్లు కాగా సవరణ అనంతరం అంచనా రూ.1.16 లక్షల కోట్లు. అంటే గత సంవత్సరం సవరించిన బడ్జెట్‌తో పోలిస్తే కేవలం ఒక ఐదు శాతం బడ్జెట్ అంచనా పెరుగగా.. ఫిబ్రవరి 2020లో ప్రకటించిన ప్రాథమిక బడ్జెట్ అంచనా కంటే ఎనిమిది శాతం తక్కువగా ఉంది.

అసలే కరోనాతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్ ఊతమివ్వకపోగా మరింత కుంటుపరుస్తుంది. స్థూలంగా చూస్తే ఈ బడ్జెట్ రైతుల ఆదాయాలను రెట్టింపు చేయగలదనే హామీ ఇవ్వడంలో, భరోసా కలిగించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. నినాదాలు ఇవ్వడమే తప్ప ఈ లక్ష్యం సాధ్యపడేది కాదని ప్రభుత్వం సూచిస్తున్నదా?

2022లో దేశం 75వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకొనే నాటికి రైతుల వార్షిక ఆదాయాలు రెట్టింపుచేయాలని ప్రధాని నరేంద్రమోదీ 2016 ఫిబ్రవరి 28న పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే ఉన్నా రైతుల ఆదాయం పెరిగిన దాఖలాలు కనిపించడంలేదు. తాజా కేంద్ర బడ్జెట్‌లో ఈ అత్యున్నత లక్ష్యాన్ని సాధించడానికి మార్గదర్శకాలు, ప్రణాళికలను సూచించలేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వశాఖల ఉమ్మడి వ్యయం మొత్తం మూలవ్యయంలో కేవలం ఐదు శాతమే. ఈ కేటాయింపుల శాతాన్ని కొంచెం లోతుగా గమనిస్తే రైతుల ఆదాయాల రెట్టింపు లక్ష్యం ప ట్ల చిత్తశుద్ధిలేమి స్పష్టంగా కనపడుతుంది.

పంటల, పాడిపరిశ్రమ ఉత్పాదకతను మెరుగుపరచేందుకు తీసుకున్న చర్యలను గమనిస్తే.. హరితవిప్లవం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడానికి నిరుడు కేటాయించింది రూ.13,320 కోట్లు కాగా ఈసారి అది రూ.13,408 కోట్లు. గత సంవత్సరం కేటాయింపులో దాదాపు 25 శాతాన్ని వినియోగించలేదు. ప్రధానమంత్రి కిసాన్ సించాయి యోజనకు నిరుడు రూ.11,378 కోట్లు కేటాయించగా ఈసారి రూ.11,759 కోట్లు ఇచ్చారు. నిరుటి మొత్తాన్ని ఖర్చు చేయకపోవడంతో నీటిపారుదల విస్తీర్ణాన్ని పెంచడంలో, ఇతర లక్ష్యాల సాధనలో ఈ పథకం ఏ మేరకు విజయం సాధించిందనేది సందేహాస్పదంగా మారింది. స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీకి రూ.19,468 కోట్లను కేటాయించారు. ఇది నిరుటికన్నా రూ.1,707కోట్లు తక్కువ.

## క్రీడల వలన శరీర దారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతుంది

### ప్రముఖ వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్

### జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు



సబ్బవరం : క్రీడల వలన శరీర దారుడ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని ప్రముఖ వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్ పేర్కొన్నారు మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో పరదేసి మాంబ పండగ సందర్భంగా జిల్లా స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంబించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన శరీర దారుడ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు క్రీడలలో రాణించి మన గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు ఈ పోటీలలో 89 జట్లు విశాఖ నలుమూలల నుండి పాల్గొన్న విజేతలను బహుమతులు బోకం శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో అంధజేస్తారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు,సర్పంచ్ బోకం సోమునాయుడు,ఉప సర్పంచ్ వనం వెంకట రమణ, బోకం కాసుబాబు,బోకం శ్రీనివాస్ యూత్ పాల్గొన్నారు.

## పీఠానికి పేరు తెచ్చిన గడ్డ శ్రీకాకుళం జిల్లా

- శ్రీకాకుళం చేరిన హిందూ ధర్మ ప్రచార యాత్ర

- గురువుల జన్మస్థలాన్ని సందర్శించిన స్వాత్మానందేంద్ర

- విశాఖ శారదాపీఠానికి దేరసాం మాతృభూమి అన్న స్వామీజీ



పలాస : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర శ్రీకాకుళం జిల్లాకు చేరుకుంది. శుక్రవారం మధ్యాహ్నం జిల్లాలోకి ప్రవేశించిన యాత్రకు పైడి భీమవరంలో భక్తులు బ్రహ్మరథం పట్టారు. మేళతాళాల మధ్య పూర్ణకుంభంతో స్వాత్మానందేంద్ర స్వామికి స్వాగతం పలికారు. పైడి భీమవరంలోని కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఠం భక్తులు స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం రణస్థలం మండలంలో యాత్ర కొనసాగింది. కోస్త, వల్లభరావుపేట ప్రాంతాల మీదుగా స్వాత్మానందేంద్ర స్వామి యాత్ర సాగించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి జన్మస్థలం దేరసాంకు వెళ్ళారు. స్వరూపానందేంద్ర చేతులమీదుగా దేరసాంలో ప్రతిష్టించిన శివాలయానికి వెళ్ళారు. విశేష పూజల అనంతరం శివలింగానికి అభిషేకం చేసారు. కాలి నడకన దేరసాంలో పర్యటించి గ్రామస్తులకు ఆశీస్సులు అందించారు. స్వాత్మానందేంద్ర నిర్వహిస్తున్న యాత్రకు స్థానికులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పసుపు జలాలతో రహదారులను శుద్ధి చేసి ముందుకు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా దేరసాం గ్రామస్తులను ఉద్దేశించి స్వామీజీ అనుగ్రహభాషణం చేసారు. విశాఖ శ్రీ శారదా పీఠానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన గడ్డ శ్రీకాకుళం జిల్లా అని స్వామీజీ పేర్కొన్నారు. దేరసాం గ్రామం పీఠానికి మాతృభూమి లాంటిదన్నారు. గురువులు స్వరూపానందేంద్ర స్వామి జన్మస్థలాన్ని సందర్శించడం ఆనందాన్నిచ్చిందని చెప్పారు. మంచినీటి సమస్య గురించి గ్రామస్తులు స్వామీజీ దృష్టికి తీసుకొచ్చారు. అధికారులతో చర్చించి త్వరలోనే సురక్షిత మంచినీటి పథకం దేరసాంలో ప్రారంభమయ్యేలా చూస్తామని స్వామీజీ హామీనిచ్చారు.

**ఆశీస్సులు అందుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు....**

హిందూ ధర్మ ప్రచార యాత్రలో ఉన్న స్వాత్మానందేంద్ర స్వామిని పలువురు ప్రముఖులు కలిసారు. పలాసలో స్వామీజీని కలిసిన మంత్రి సీదిరి అప్పలరాజు ఆశీస్సులు అందుకున్నారు. యాత్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వల్లభరావు పేటలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్ స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.



## కవి సమయం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : సప్తమి రా. 3.16 రోహిణి మ. 1.35
వ.ఉ. 6.23వరకు వ.రా. 7.41ల 9.25

శనివారం
20-03-2021

**మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలి కంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం ́మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

## యానాం లో మల్లాడి ఎన్నికల ప్రచారం గ్రామాలవారిగా రోడ్డు షో





యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో ఏప్రిల్ ఆరో తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్ రంగస్వామి గెలుపుకోసం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు గ్రామాల వారీగా రోడ్డు షో నిర్వహించి ఓటర్లను జగ్గు గుర్తుకు ఓటు వేయ్యాలని అభ్యర్థిస్తున్నారు. స్థానిక కనకాల పేట నుండి సావిత్రి నగర్ వరకు ఇప్పటికే రోడ్డు షో పూర్తి చేసిన మల్లాడి కృష్ణారావు యానం పట్టణంలో కూడా శుక్రవారం నుంచి రోడ్డు మొదలు పెట్టారు. అభివృద్ధి, సంక్షేమం , ఉపాధి పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి రంగస్వామితోనే సాధ్యమని సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి, మంత్రి , ఎమ్మెల్యేగా అనేకమార్లు గెలుపొంది పదవులను అధిరోహించి చి వాటికి వన్నె తెచ్చే పాలన అందించిన రంగస్వామి సరైన అభ్యర్థి అని అన్నారు ఊరు మీద కాని ఊరిలో ఉన్న సమస్యల మీద గానీ ఏ విధమైన అనుభవం, అవగాహన లేకుండా రాజకీయ పరిజ్ఞానం లేని అబ్బాయికి మీ ఓట్లు వేసి దుర్వినియోగం చేసుకోవద్దన్నారు ప్రస్తుతం యానం లో జరుగుతున్న వందల కోట్ల రూపాయల కేంద్ర ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలన్నా సుమారు నాలుగు వేల మందికి ఒకేసారి ఇళ్ల పట్టాలు అందజేసి గృహ నిర్మాణాలకు ఉచితంగా లక్షలాది రూపాయల రుణాలను అందించాలన్న పరిశ్రమలు నెలకొల్పాలన్నా సంక్షేమ పథకాలు సకాలంలో సక్రమంగా అమలు జరగాలన్నా రంగస్వామి తోనే సాధ్యమని మల్లాడి యధేచ్ఛ పలికారు

24 నామినేషన్లు దాఖలు 20 మంది అభ్యర్థులులి లినేడు పరిశీలనలి ంపు ఉపసంహరణలి కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 30 నియోజకవర్గాలకు ఏప్రిల్ ఆరో తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో యానం నియోజకవర్గం నుండి నామినేషన్లు గడువు ముగిసే సరికి 24 నామినేషన్ లు దాఖలు కాగా 20 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు శనివారం నామినేషన్ల పరిశీలన ఆదివారం ఉపసంహరణ తో ఈ ప్రక్రియ ముగియనుంది

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

*రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కి గుణపాఠం తప్పదు:*

*మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్*

అనంతగిరి : పెదబయలు మండలం లో లక్ష్మీపేట అడుగులపుట్టు పంచాయతీలలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పర్యటించారు. వడ్డెపూట్ గ్రామంలో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజా సమస్యలను గాలికి వదిలి పరిపాలన జరుగుతుంది అని ఈ ప్రభుత్వం వలన పేద వారు కన్నీరు కారుస్తూన్నారు అని రాష్ట్రం లో చాలా మందికి రేషన్ కార్డులు పించన్లు లేవని భూమి ఎక్కువగా ఉందని షాక్ తో రేషన్ పించన్ ఇవ్వట్లేదని ఏ గ్రామం లో వెళ్లిన ప్రజాసమస్యలు స్వాగతం పలుకుతున్నాయి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారని నిత్యావసర సరుకులు నూనె పప్పు వంట గ్యాస్ ఇతర సరుకులు పెరిగిపోయాయి అని పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ప్రైవేట్ పరం చేయాలని పనిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి అని రాబోయే కాలంలో గిరిజన సంపద బాక్సైట్ తో పాటు ప్రభత్వ రంగ సంస్థలు వైద్య విద్య సంస్థలు అన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలని ఆలోచనలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి అని గిరిజన ప్రాంతం అభిరుద్ధి కోసం కొత్తగా నిధులు కేటాయించింది ఎం లేదని గిరిజన ప్రాంతం అభిరుది చేసింది టీడీపీ పార్టీ అని నాటి టీడీపీ ప్రభుత్వం అయాంలో మంజూరు చేసిన రోడ్లను మాత్రమే అవుతున్నాయని కొత్త గా ఎం లేదని జీవో నెంబర్ 3 చట్ట బద్ధత చైయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణకు ఆపాలని కనీసం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదనిమంత్రిని కలవలేదనిరాస్త్రం లో దోపిడీ పెరిగిపోయింది అని ఇష్ట రాజ్య పరిపాలన జరుగుతుంది అని ఇది ప్రజలు గమనిస్తున్నారు అని రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను యేండ గట్టెందుకు ప్రజలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఏలేరు తాండవ ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకానికి 470 కోట్లు విడుదల

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం : ఏలెరు మరియు తాండవ ప్రాజెక్ట్ ఎత్తిపోతుల పథకం క్రింద 470 కోట్లు విడదల చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్ .జగన్ మోహన్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలిపారు స్థానిక శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ . 19వ తేదీన దీనికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు తమ చేతికందే అన్నారు తమకు అందిన లేఖను విలేకర్ల చూపిస్తూ త్వరితగతిన 470 కోట్లు ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి విడుదల చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

## నూతిలో పడిన ఆవును సురక్షితంగా బయటకు తీసిన ఫైర్ స్టేషన్ ఇబ్బంది




భీమునిపట్నం: స్థానిక పాతబస్టాండ్ ఈ సేవ దగ్గర ఉన్న నూతిలో ఆవు గురువారం రాత్రి పడిపోయింది. అయితే విషయంను భీమునిపట్నం డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటనూకరాజు ఫైర్ఆ స్టేషన్ కు తెలిపారు. దాంతో ఫైర్ స్టేషన్ ఎస్.ఐ మదీనా ఆదేశాలు మేరకు పి.ఎ స్వామి తన సిబ్బందితో వచ్చి ఆవును సురక్షితంగా బయటకు తీసారు. ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ భీమునిపట్నం ప్రాంతంలో ఇలాంటి నుయ్యి లు సుమారు 15 ఉన్నాయనీ అధికారులు గ్రహించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయనీ తెలిపారు. గత వారం రోజులు క్రితం గొల్లవీధిలో వృధ్ధురాలు ఇలాంటి గ్రిల్స్ లేని నూతిలో పడిపోయారు. అయినా అధికారులుపట్టించుకోకుండా ఉండడం బాధాకరమని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి నూతులలో నుంచి ఊట తీసి గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ నూకరాజు కోరారు.

## చైర్ పర్సన్ ఆదిలక్ష్మి కి ఘనంగా సన్మానం

### వైస్ చైర్మన్ ను సన్మానించిన పలువురు నాయకులు, రాష్ట్ర అయ్యారక కార్పోరేషన్ డైరెక్టర్



నర్సీపట్నం : మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి తో తన అన్న గుడబండి నాగేశ్వరరావు (జి యన్ ఆర్)కు,వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి లకు రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి కనక మహా లక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు మాజీ కౌన్సిలర్ వికాస్ సతీష్, మళ్ళ గణేష్, మూడో వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు మామిడి శ్రీను, నాలుగో వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు దాడి బుజ్జి తదితరులు సన్మానాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు వెళ్లి సన్మానాలు చేశారు సీడీపిఓ రమణి పాల్గొన్నారు.పలువురు పాఠశాలలు, కళాశాలలు యాజమాన్యం వెళ్లి వీరికి వేరువేరుగా పూలదండలు వేసి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలో పి వాలంటీర్లు,వివద సామాజిక వర్గానికి చెందిన నాయకులు..సన్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకుందాం

### - పిచ్చుకల పరిరక్షణ చిత్రాన్ని జయప్రదం చేయండి



విశాఖపట్నం : ప్రకృతి ఒడిలో జీవిస్తున్న మనమంతా ప్రకృతి వనరులను కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా చేసేందు కు కెప్చరింగ్ స్టోరీస్ బై అర్జున్ యు ట్యూబ్ చానల్ డాక్యుమెంటరీ ఫిల్మ్స్ చిత్రీకరించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక జీవజాతులు అంతరించిపోతున్నాయి. శీతోష్ణస్థితి వేడెక్కు తోంది. ప్రతి ఒక్కరికి వాస్తవ చిత్రాన్ని అర్థం చేసుకునే విధంగాఈ చిత్రాలను మా సంస్థ ద్వారా చిత్రీకరిస్తున్నాం. చాలామంది డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్స్ రక రకాలు చిత్రాలు చిత్రీకరిస్తున్నప్పుడు కి తెలుగులో పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేసే చిత్రాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీనిని దృష్టిలో లోనికి తీసుకొని పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపకులు జేవి రత్నం తో కలిసి పిచ్చుకల పరిరక్షణ కోసం ఒక చిత్రాన్ని విశాఖలో నిర్మించాం.

ఈ చిత్రాన్ని" ప్రపంచ పిచ్చుకల పరిరక్షణ దినోత్సవం" సందర్భంగా శనివారం ఉదయం పదిగంటలకు ఎం వి పి కొలని లొని ఎ ఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాలలో పిచ్చుకల పరిరక్షణ, వాటి ఆవశ్యకతను తెలియజేసే ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నాము.

విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ చిత్రం బాగా ఉపకరిస్తుందని మేము భావి స్తున్నాం.

## తూడెం ఉన్నత పాటశాలకు దివిస్ యాజమాన్యం వ్యాయమ పరికరాలు అందజేత



భీమునిపట్నం: పాటశాల విద్యార్థుల స్థాయి లో విద్య వ్యక్తీత్వ వికాసం మానసక స్టర్యముపెంపొందించడం తో పాటు శారీరక దారుఢ్యం కూడా అత్యంత ఆదర్శ మని దివిస్ డైరెక్టర్ మధుసూదన రావు అన్నారు. తూడెం ఉన్నత పాటశాల లో శుక్రవారం వ్యాయమ పరికరాలను విద్యార్థులకు మరియు ఉపాద్యాయులకు అందించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వర రావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కావలిసిన అన్ని వసతులను దివిస్ యాజమాన్యం ఎప్పుడు అందించడం ద్వారా వారి యొక్క ఆలోచనా శక్తి నీ పెంపొందించుటకు కాకుండా ఒత్తిడిని అదిగమించి వారు అన్ని రంగాల లో మరింత ఉత్సాహంగా అభివృద్ధి చెందాలని ఆ కాంక్షస్తూన్నా మన్నారు. ఈ కార్య క్రమంలో తూడేం స్కూల్ ఉపాధ్యాయ లు సత్యనారాయణ సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్,పి మహేంద్ర ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 89వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ జన్మదిన వేడుకలు



గోపాలపట్నం : జీవీఎంసీ 89 వ వార్డు వైయస్సార్ సిపి అధ్యక్షుడు జన్మదిన వేడుకలను చందనగర్ మైదానంలో వాలంటీర్లు అభిమానులు ఘనంగా నిర్వహించారు వేడుకలలో మంత్రి అవంతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కిరణ్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ఓటమి కానేకాదని మేము అందరమూ నీకు తోడుగా ఉంటామని కష్టపడే వాడికి ఫలితం ఉంటుందని కాకపోతే ఒక రోజు ఆలస్యం అవుతుందని గెలుపోటములు సహజమని ఈ రోజు ఈ జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న వాలంటీర్లు అభిమానులు అందరూ నిత్యం ప్రజలతో కలిసి ఉండే వ్యక్తి దొడ్డి కిరణ్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి కిరణ్ అటువంటి కిరణ్ కి అందరూ ఎల్లవేళలా అండగా ఉండాలని అన్నారు, అలాగే పశ్చిమ నియోజకవర్గంలో 14 వార్డులకు గాను 10 వార్డులను గెలుచుకున్న మంటే అది మల్ల విజయప్రసాద్ గొప్పతనం అని కొనియాడారు, ఎమ్మెల్యేలు లేని ప్రాంతంలో అధిక వార్డులను గెలుచుకోవడం చూస్తే విజయ ప్రసాద్ కు ప్రజల్లో ఎంత అభిమానం ఉందో తెలుస్తుందని అన్నారు, రానున్న రోజుల్లో కిరణ్ ద్వారా వార్డు అభివృద్ధి జరుగుతుందని అన్నారు, ఎప్పటిలాగే ఇప్పుడు కూడా వార్డులో అభిమానులు కార్యకర్తలు కిరణ్ కి అండగా ఉండాలి అన్నారు, అలాగే పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ఇంత తక్కువ మెజార్టీతో గెలవడం గెలుపు కాదని వార్డులో నువ్వు కష్టపడినా కూడా దైవం అనుకూలించలేదు అని ఓడిపోయినట్టు కాదని కాకపోతే మితిమీరిన నమ్మకంతో పని చేయడం వల్ల ఇటువంటి ఫలితం దక్కిందని ఎప్పటిలాగే నువ్వు వార్డులో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని మేమంతా అండగా ఉంటామని కిరణ్ కి భరోసా ఇచ్చారు, దొడ్డి కిరణ్ 40 వ పుట్టినరోజు సందర్భంగా అభిమానుల సమక్షంలో 40 కిలోల కేక్ను కట్ చేశారు, అలాగే భారీ పూలదండలతో కార్యకర్తలు అభిమానులు వాలంటీర్లు కిరణ్ ని ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో లో డ్యూటీ మేయర్ జియోనీ శ్రీధర్, 8వ జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్పొరేటర్ సురేష్, మాజీ కార్పొరేటర్లు అయితం శెట్టి కోటేశ్వరరావు, బద్రీనాథ్, ఇంకా ఆడారి శ్రీనివాసరావు, ఆల్ల పైడి రాజు, ఆల్ల నరేంద్ర, అయితం శెట్టి గోపి, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణ శివారు నిమ్మతోటలో రూ .1.84 కోట్లతో సీసీ రోడ్లను నిర్మిస్తున్నాం

### - రూ. 50 లక్షలతో డ్రైన్ల నిర్మాణానికి చర్యలు - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : గుడివాడ పట్టణంలోని 29 వ వార్డుకు శివారున ఉన్న నిమ్మతోటలో ఎన్ఆర్జిఈఎస్ నిధులు రూ.1.84 కోట్లతో 21 సీసీ రోడ్లను నిర్మించడం జరుగుతోందని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని నిమ్మతోటకు చెందిన రిటైర్డ్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ హరిప్రసాద్ , పలువురు స్థానికులు కలిశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మతోటలో గతంలో రూ. 27 లక్షలతో ప్రధాన రహదారిని నిర్మించారని చెప్పారు . నిమ్మతోట ఏర్పడిన నాటి నుండి అంతర్గత రోడ్లు లేవని తెలిపారు . మంత్రిగా కొడాలి నాని బాధ్యతలు చేపట్టిన తర్వాత నిమ్మతోటలో మూడు రోడ్లు మినహా 21 సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు . పనిలో పనిగా మిగిలిన మూడు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేయించాలని కోరారు . అలాగే డ్రైన్ల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ నిమ్మతోటలో అంతర్గత రోడ్లను కూడా సీసీ రోడ్లుగా నిర్మించే బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పారు . ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణం పెద్దఎత్తున చేపట్టామన్నారు . నిమ్మతోటలో డ్రైన్ల నిర్మాణంపై కూడా దృష్టి పెట్టామన్నారు . 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో దశలవారీగా డ్రైన్లను నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించామన్నారు . నిమ్మతోటలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామన్నారు . మిగిలిన మూడు అంతర్గత రోడ్లను కూడా పూర్తి చేస్తామన్నారు . ఇందుకు అవసరమైన చర్యలను మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళి రోడ్ల నిర్మాణానికి కృషి చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జిని ఆదేశించారు . ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుడివాడ - కంకిపాడు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు రూ . 16.10 కోట్ల నిధులను మంజూరు చేయించానన్నారు . ఈ నిధులతో గుడివాడ పట్టణం పామర్రు రోడ్డులోని పెదకాల్వ సెంటర్ నుండి కేటీఆర్ మహిళా కళాశాల , నలంద పాఠశాల , జీవీఆర్ కళ్యాణ మండపం మీదుగా మందపాడు రైల్వేగేటు వరకు రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు . అలాగే గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారిలో రైలుపేట నుండి మండల కేంద్రమైన పెదపారుపూడి వరకు 10 మీటర్ల వెడల్పున రోడ్డును నిర్మిస్తామన్నారు . ఈ రోడ్డుకు రైలుపేట నుండి పెదపారుపూడి అడ్డరోడ్డు వరకు కుడివైపున లోతైన కాల్వ ఉందన్నారు . దీనికి రివిట్ మెంట్ పనులను కూడా చేపడతామన్నారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు . విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి అనువైన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

## భీమిలి జోనల్ కమీషనర్ ని కలిసిన 2, 3వ వార్డుల కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గంటా అప్పలకొండలు



భీమునిపట్నం: జీవి ఎం సి ఎన్నికల్లో భీమిలి జోన్ నుండి 2 మరియు 3వ వార్డు కార్పొరేటర్లుగా విజయం సాధించిన గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గంటా అప్పలకొండలు భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావుని దుస్సాలువా, పుష్ప గుచ్ఛంతో మర్యాద పూర్వకంగా కలిసారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ లో ఉన్న పలు సమస్యలుపై చర్చించారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా భీమిలిలో ఉన్న నీటి కొరత గురించి . భీమిలి జోన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు సహకరించాలని జోనల్ కమీషనర్ సి.హెచ్. గోవిందరావుని ఇరువురు కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

### - హోమం లో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని.సీతారాం దంపతులు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి ప్రసాద్ శర్మ,చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్, కూచిభట్ల ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మనేని.సీతారాం దంపతులు,దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

## అంగన్వాడీ కేంద్రం లో పేద విద్యార్థులకు ప్లేట్స్, గ్లాస్లు ఆహార పదార్థాల పంపిణీ



భీమునిపట్నం: జీ వి ఎం సి మూడవ వార్డ్ భీమిలి రెల్లి వీది లో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో ఉన్న పేద విద్యార్థులకు కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐదు వేలు విలువ చేసే కంచాలు, ప్లేట్స్, గ్లాస్ లు ఆహార పదార్థాలను ముప్పయి మంది విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ అందజేశారు. ఈకార్యక్రమంలో దారపు. శ్రీను , అశోక్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హాయిగా నిదురపో..



నిద్ర మనలోని చికాకులన్నింటినీ తరిమేసే అద్భుత ఔషధం. కానీ కొందరు నిద్రలేమితో సతమతమవు తుంటారు. సాధారణంగా ప్రతీవ్యక్తికీ ఆరు నుండి ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే స్త్రీలకు మరోగంట అదనంగా నిద్ర అవసరం. ఇది పరిశోధనల్లో తేలిన అంశం. ఆడవారికి శ్రమతో పాటు ఆందోళనా అధికంగానే ఉంటుంది. కాబట్టి కాస్త ఎక్కువ నిద్రే అవసరం. వీరు నిద్రపోయే సమయంలో కనీసం పదిహేను నిమిషాలు తగ్గినా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సి .వస్తుంది. అదే గంటల తరబడి నిద్రని వాయిదా వేస్తూ పోతే ఒత్తిడి ఎక్కువవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నిద్రలేమితో బాధపడేవారు కొన్ని చిట్కాలను పాటిస్తే నిద్రరాకపోవడమన్న సమస్య ఉండదు. నిద్రలేమి వల్ల ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయి.

పడుకునే సమయంలో కాఫీ, టీ సేవించ కూడదు. ఒకసారి టీ తాగితే దాని ప్రభావం మూడు గంటల వరకు ఉంటుంది. వాటిలో ఉండే కొన్ని

రకాల పదార్థాలు సరైన నిద్రకు భంగం కలిగిస్తాయి.

మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.

ప్రతిరోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్య సూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది. ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.

భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం సరైన పద్ధతి కాదు. దానివల్ల తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక భోజనం చేసిన తర్వాత కొంతసమయం నడవడం వంటివి చేస్తే ఆరోగ్యానికి మంచిది. భోజనవేళలను సరిగా పాటించాలి. లేకపోతే దీనివల్ల ఆజీర్ణం వంటి సమస్యలు తలెత్తి నిద్రమీద దాని ప్రభావం చూపుతుంది. అందుకే సమయానుకూలంగా భోజనం చేయడం ద్వారా నిద్రలేమిని కొంత వరకు అరికట్టవచ్చు.

ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసు కోవాలి.దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.

# ఇలాచేస్తే రిలేషన్ షిప్ పదిలం

***స్త్రీ, పురుషుల మధ్య ప్రేమభావన, సంబంధం ఎప్పటికప్పుడు నూతనోత్తేజంతో ఉండాలంటే ఇలా చేయటం అవసరం ...***

**1. చక్కని సంభాషణే కామోద్దీపకం:** స్త్రీలను ఉత్తేజపరచడానికి గొప్ప గొప్ప టెక్నిక్కులేమీ అవసరం లేదు. వారితో చనువుగా, ఆప్యాయంగా మాట్లాడటమే వారు ఎక్కువగా కోరుకుంటారు. సో.. వారితో ప్రేమగా, ఆప్యాయంగా మాట్లాడండి. తాను ఆమెను ఎంతగా ప్రేమిస్తున్నాడో మాటల్లో వర్ణించే పురుషులంటే మగువలు తెగ ఆకర్షణకు లోనవుతారు. .

**2. అందచందాల పొగడ్తలు:** చాలా మంది మగువలు తమ అందచందాల గురించి తెగ ఆలోచిస్తుంటారు. పురుషులతో పోలిస్తే.కాలం గడిచేకొద్దీ ఆడవాళ్లలో ఎన్నో మార్పులు శారీరకంగా చోటుచేసుకోవడం సహజం. ఈ తరుణంలో వారిలో లేని పోని భయాందోళనలు చోటుచేసుకుంటాయి. తమలో ఆకర్షణ తగ్గడం వల్ల భర్త తమనుండి దూరమైపోతాడనే భయాందోళనలు పెరగడం మొదలవుతాయి. తమ భార్యల్లో ఎప్పుడైతే ఈ తరహా ఆలోచనలు రావడం మొదలైనట్లు భర్తలు గమనిస్తే వెంటనే వాటిని తొలంచేయండానికి యత్నించాలి. వారి పట్ల తమ ప్రేమ ఎప్పటికీ తగ్గదని భరోసా ఇవ్వాలి. వివాహమై ఇన్నేళ్లు గడిచినా నీపై నాకు ప్రేమ తగ్గలేదు.. నీలో ఆకర్షణ తగ్గినా..



తగ్గకపోయినా అదినాకు ముఖ్యం కాదు.. నువ్వే నాకు ముఖ్యమని చెప్పండి. ఇక్కడ ఇంకొక విషయం బాగా గుర్తుపెట్టుకోండి. మీరు ఆమెను ప్రతీ చిన్నదానికి ఆహా ఓహో అని పొగడండి.. కానీ, ఆ పొగడ్తలను శృతి మించనీయవద్దు. వాటిని మగువలు సులువుగా కనిపెట్టేస్తారు. తమ భర్త అబద్దాలతో తనను మభ్యపెట్టాలనుకుంటున్నాడని వారు కనిపెడితే అసలుకే ఎసరు వచ్చేస్తుంది.

**3.సెక్సే ముఖ్యం కాదు:** పురుషులతో పోలిస్తే స్త్రీలకు శృంగారం మీద విభిన్న అభిప్రాయాలుంటాయి. సెక్సే జీవితం కాదని వారి అభిప్రాయం. శృంగారాన్ని మించినది భర్త ప్రేమ అని వారి అభిప్రాయం. వారికి చక్కని భావోద్వేగాలు కావాలి. చాలా మంది పురుషులు పడక గదిలో తమ అవసరం తీరేవరకు తమ భార్యలతో సన్నిహితంగా ఉండి.. పనయిపోగానే ఇక తమను పట్టించుకోనట్లుంటారని మహిళలు ఆరోపిస్తుంటారు. పడక గది వెలుపల కూడా తమ భార్యను ప్రేమిస్తున్నట్లు తెలిసేలా పురుషులు ప్రవర్తించాలి.

**4. భావప్రాప్తి తప్పని సరేమీ కాదు:** చాలా మంది పురుషులు తమ జీవిత భాగస్వామికి భావప్రాప్తి కలిగిస్తేనే వారు తమను ఎప్పటికీ అభిమానిస్తారని నమ్ముతారు. ఇది ఒక రకంగా నిజమే అయినా, అన్ని సందర్భాల్లో అది నిజం కాకపోవచ్చు. సెక్స్ చేసిన ప్రతిసారి తాము క్లైమాక్స్ కు చేరాలని అందరు స్త్రీలు కోరుకోరని నిపుణులు చెపుతున్నారు. భావప్రాప్తి కన్నా.. ఫోర్ ప్లేనే వారు కోరుకుంటారు.

**5. యాంత్రికంగా వద్దు:** సెక్స్ చేసేటప్పుడు తమను పట్టించుకోకుండా తమ మటుకు తామే చేసుకుపోతారని తమ భర్తల గురించి స్త్రీలు చేసే ఆరోపణల్లో ఒకటి. ముఖంపై చిరునవ్వు లేకుండా.. ఎటువంటి మాటలు లేకుండా చేసే శృంగారం వారికి బోర్ కొట్టిస్తుందిట. సో... కాస్త ముఖంపైకి చిరునవ్వును పులుముకోండి.

**6. ఆ 'టచ్' అవసరం..:** స్త్రీలు రొమాన్స్ బాగా ఇష్టపడతారు. భర్తలు తమను కౌగిలిలో బంధించడం, చేతులు కలిపి మాట్లాడటం, ముద్దులు పెట్టుకోవడం అంటే వారికి ఇష్టం. తమ భర్తలు అస్సలు వాటి జోలికే వెళ్లరని స్త్రీలు ఫిర్యాదు చేస్తుంటారు. ఈ అంశంపై స్త్రీలు కొద్దిగా చనువు తీసుకుని తమ మనసులో మాట చెప్పాలని సెక్సాలజిస్టులు సూచిస్తున్నారు.

**7. సెక్స్ తరువాత చేయాల్సింది చాలా ఉంది:** సెక్స్ ముగించిన తరువాత పురుషులు తమ భార్యతో పని అయిపోయినట్లుగా పక్కకు తిరిగి నిద్రలోకి జారుకుంటారు.

ఇంకొందరు టీవి పెట్టుకోవడమో.. ఫోన్లో తమ స్నేహితులు, కొలీగ్స్ తో మాట్లాడటమో లాంటివి మొదలెడతారు. ఇవి స్త్రీలకు ఇష్టముండదు. శృంగారం పూర్తయిన తరువాత కూడా తమ భర్త తమను అంటిపెట్టుకునే ఉండాలని వారు కోరుకుంటారు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది.

ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము. ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు.




# పోషకాల రేడు నేరేడు



ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా కలర్ ఫుల్‌గా నేరేడు పండ్లతో కళకళలాడుతున్నది. వర్షాకాలం మొదలైతే చాలు..నేరుడు పండ్ల సీజన్ ప్రారంభమైవుతుంది. ప్రతి సీజన్‌లోనూ ఆ సీజన్‌కు మాత్రమే పరిమితమైన కొనని పండ్లు, పువ్వులు లభిస్తుంటాయి. అలా వర్షాకాలంలో నేచర్ మనుకు గిఫ్ట్‌గా ఇచ్చిన అమేజింగ్ అండ్ హెల్తీ ఫ్రూట్స్‌లో నేరేడుపండు ఒకటి.

చూడటానికి నల్లగా, నిగనిగలాడుతూ ద్రాక్ష పండ్లలా నోరూరిస్తుండే నేరుడు పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. నేరేడు పండ్లు పిల్లలకు మాత్రమే కాదు, పెద్దలందరికీ కూడా చాలా అరోగ్యకరం. నేరేడు పండ్లలో పోషకాలు మెండుగా ఉంటాయి. కేవలం పండే కాదు, నేరేడు చెట్టు ఆకులు, గింజలు, బెరడు..ఇలా అన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. నేరేడు మధుమేహం, క్యాన్సర్ వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇంతటి ప్రత్యేకత ఉన్న నేరేడులో ఉండే ఇతర పోషక విలువలేమిటో ? అవి ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తాయో తెలుసుకుందాం...

**ఆరోగ్యానికి సరిజోడు:**

నేరేడు ప్రయోజనాల గురించి తెలుసుకునే ముందు బాగా పండిన నేరేడు పండులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ పుష్కలంగా లభిస్తాయి. ఇతర పండ్లతో పోల్చి చూస్తే మినరల్స్ అధికంగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి, దీన్ని తినడం వల్ల బరువు పెరుగుతామన్న దిగులు కూడా ఉండదు. నేరేడు గింజల నుండి కూడా అధిక సంఖ్యలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొద్ది మొత్తంలో క్యాల్షియం, విటమిన్ బి, సి, ఐరన్ లు కూడా లభిస్తాయి. ప్రతి వంద గ్రాముల నేరేడు పండ్లలో రెండు మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. శరీరానికి రోజుకి కావల్సిన విటమిన్ సి నలభై మిల్లీగ్రాములైతే.. వందగ్రాముల నేరేడులో 18 మిల్లీగ్రాముల దాకా ఉంటుంది. కెరోటిన్, ఫైటోకెమికల్స్ (యాంటీఆక్సిడెంట్లు), మెగ్నీషియం, పొటాసియం, పీచుపదార్థాలు, మొదలైన పోషకాలన్నీ కూడా నేరేడు నుంచి మనకు లభిస్తాయి.

**ఆకుల్లోనూ యాంటీ బ్యాక్టీరియా:**

అలాగే నేరేడు చెట్టుకు ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దంతాలను స్ట్రాంగ్ గా ఉంచడంతో పాటు చిగుళ్ల సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. లివర్ సమస్యలను మెరుగుపరుస్తుంది: నేరేడు పండులో ఉండే గుణాలు కాలేయం యొక్క పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ పండులో ఉండే నేచురల్ ఆమ్లాలు జీర్ణశక్తిని పెంచడంలో గ్రేట్‌గా సహాయపడుతాయి.

**కోరింత దగ్గు నివారిస్తుంది:**

వర్షాకాలంలో జలుబు, దగ్గు..వంటి ఆరోగ్య సమస్యలు రావడం సహజం. నేరేడు కూడా వర్షాకాలంలో లభించే పండు కాబట్టి, వీటిని తినడం వల్ల జలుబు, కోరింత దగ్గు, దీర్ఘకాలంగా వేధించే దగ్గు, ఆస్తమా..లాంటి సమస్యలను నుంచి విముక్తి పొందవచ్చు. అంతేకాదు పైల్స్ నివారణకూ తోడ్పడుతుంది. ఈ సీజన్‌లో నేరేడు పండును రోజూ ఉదయం ఉప్పుతో పాటు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. పైల్స్ సమస్యతో బాధపడుతున్న వారు నేరేడు పండును తేనెతో పాటు తీసుకుంటే మంచిది.


**ఇమ్యూనిటి పెంచుతుంది:**

వర్షాకాలంలో వచ్చే వివిధ జబ్బుల నుండి శరీర ఆరోగ్యాన్ని కాపాడుకొనే శక్తిని నేరేడు అందిస్తుంది. క్యాన్సర్ నివారిణినిగానూ పనిచేస్తుంది. నేరేడులో ఉండే బయోయాక్టివ్ ఫొటో కెమికల్స్, పాలిఫినోల్స్ క్యాన్సర్ రాకుండా నివారిస్తాయి. కీమోథెరఫీ వంటి క్యాన్సర్ చికిత్సలు చేయించుకునే సమయంలో నేరేడు పండ్లను ఆహారంగా తీసుకోవటం వల్ల చక్కటి ప్రయోజనం ఉంటుంది. క్యాన్సర్ రాకుండా రక్షస్తుంది.

**డయాబెటిస్ కంట్రోల్ చేస్తుంది:**

డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి ఆయుర్వేద మందుల్లో నేరేడు పండు గింజల్ని వాడతారు. అంతేకాదు డయోరియాతో బాధపడేవారికి నేరేడు చక్కటి పరిష్కార మార్గం. నేరేడు పండ్ల గింజలను పొడిగా చేసుకునిమజ్జిగలో కలుపుకుని తాగితే సమస్య నుంచి బయటపడొచ్చు. నేరేడు చెట్టు బెరడును మెత్తగా నూరి కాషాయంలా తయారుచేసుకుని దానిలో తేనె కలుపుకుని తీసుకున్నా డయేరియా నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

# యోగాతో అనునిత్యం ఆరోగ్యం



తరుచుగా అనారోగ్యాలకు గురయ్యే మహిళలు నిత్యం యోగా చేయడం మూలంగా అరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల యోగాసనాల మూలంగా శరీరం, వమనసు రెండు కూడా ప్రశాంతంగా ఉంటాయని వారంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని, మహిళలు ఇంటి పట్టునే ఉండి ప్రతిరోజు ఈ యోగాను చేయడం మూలంగా అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని వారంటున్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం గురించి ఈ వారం తెలుసుకుందాం.

ప్రాణం + ఆయామం = ప్రాణాయమం. ప్రాణమంటే జీవన శక్తి. ఆయామం అంటే విస్తరింపచేయుట లేక నియంత్రించి ఉంచుట అని అర్థం. పతంజలి మహర్షి ప్రసాదించిన యోగ సూత్ర ప్రకారం శ్వాస, ప్రశ్వాసల్ని నియంత్రించి ఉంచడమే ప్రాణాయామం అని నిర్ధారించడం జరిగింది. లోనికి పీల్చే గాలిని శ్వాస అని, బయటికి వదిలే గాలిని ప్రశ్వాస అని అంటారు. శ్వాస ప్రశ్వాసల్ని నియంత్రించడం, క్రమబద్ధం చేయడం ద్వారా అంతర్గత సూక్ష్మప్రాణాన్ని కూడా అదుపులో ఉంచవచ్చు.

**నియమబద్ధంగా**

నాడీమండలం, రక్త ప్రసార ధమనులు, జీర్ణకోశం, మూత్రకోశం మొదలుగా గల వాటన్నిటి యందు ప్రాణం సంచరిస్తూ ఉంటుంది. ప్రాణాయామం వల్ల వాటన్నింటికి శక్తి, రక్షణ కల్పిస్తాయి. కనుకనే ప్రాణాయామేన యుక్తేన సర్వరోగ క్షయ భవేత్'' అంటే ప్రాణాయామం నియమబద్ధంగా ఆచరిస్తే సర్వరోగాలు హరించిపోతాయి అను సూత్రం ప్రచలితం అయింది. ప్రాణానికి ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానమను 5 రూపాలు ఉన్నాయి. ప్రాణానికి స్థానం హృద యం. అపానానికి స్థానం గుదం. సమానానికి స్థానం నాభి. ఉదనానికి స్థానం కంఠం. వ్యానానికి స్థానం శరీరమంతా. శ్వాసక్రియకు ప్రాణం, విసర్జన క్రియకు అపానం, పాచన క్రియకు సమానం, కంఠశక్తికి ఉదానం, రక్తప్రసార క్రియకు వ్యానం తోడ్పడుతాయి.

**రేచకం-పూరకం**

శ్వాసను బయటకు వదిలే క్రియను రేచకం అని, లోపలకి పీల్చే క్రియను పూరకం అని, లోపల గాలిని ఉంచడాన్ని అంతర్ పూరకం అని, తిరిగి బయ టకి వదిలి ఆపి ఉంచడాన్ని బాహ్యాకుంభకం అని అంటారు. ఈ క్రియలు ప్రాణాయామానికి సాధనాలు. మెడికల్ సైన్స్ ప్రకారం రెండు ముక్కు రంధ్రాల ప్రయోజనం ఒక్కటే. కాని యోగులు ఈ రెండింటికి మధ్య గల భేదం గ్రహించారు. వారి పరిశోధన ప్రకారం కుడి ముక్కు రంధ్రాన్నుంచి నడిచే గాలి కొద్దిగా ఉష్ణం కలిగిస్తుంది. అందువల్ల దీన్ని వారు సూర్య నాడి లేక సూర్య స్వరం అని అన్నారు. అట్లే ఎడమ ముక్కు రంధ్రం ప్రభావం వల్ల చల్లని దనం అందువల్ల దాన్ని చంద్రనాడి లేక చంద్రస్వరం అని అన్నారు. ఈ రెండిటికి మధ్య సమన్వయం సాదించుటకు యోగ శాస్త్రంలో ప్రాధాన్యం ఇవ్వబడింది. హ అను అక్షరం చంద్రుడికి, ట అను అక్షరం సూర్యు డికి గుర్తుగా నిర్ధారించారు. అందువల్ల హఠ యోగం వెలువడింది. హఠ యోగ మంటే చంద్ర సూర్య నాడులకు సంబంధించిన విజ్ఞానం అన్నమాట. హఠం అనగాబలవంతం అనికాదు. ప్రాణాయామ విజ్ఞానమంతా చంద్ర, సూర్య స్వరాలకు సంబంధించినదే.

ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాలు...

1. ఊపిరితిత్తులు బాగా పనిచేస్తాయి.
2. శరీరానికి ప్రాణవాయువు బాగా లభిస్తుంది.
3 . రక్త శుద్ధి జరిగి అందలి చెడు అంతా బయటికి వెళ్లిపోతుంది.
4 . గుండెకు సత్తువ లభిస్తుంది.
5 . మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
6 . ప్రేగులు, నరాలు, నాడులు శుభ్ర పడతాయి.
8 . శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
9 . ఆయుష్షు పెరుగుతుంది. ఇది అన్నిటికంటే మించిన విశేషం.

తీసుకోవలసిన జాగ్రత్తలు


- మైదానంలోగాని, తోటలోగాని, తలుపులు తెరచియున్న గదిలోగాని, కంబళీ లేక బట్ట లేక ఏదేనీ ఆసనం మీద కూర్చొని ప్రాణాయామం చేయాలి.
- గాలి విపరీతంగా వీస్తూ ఉంటే ఆ గాలి మధ్య ప్రాణాయామం చేయకూడదు.
- మురికిగా ఉన్న చోట, దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- సిగరెట్టు, బీడి, చుట్టపొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- పొట్ట నిండుగా ఉన్నపుడు ప్రాణాయామం చేయకూడదు.
- ప్రాణాయామం చేసే ముందు, చేసిన తరువాత కూడా ఇతర యోగాసనాలు వేయవచ్చు. అయితే చివర శవాసనం వేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి.




## కాటన్ బడ్స్‌తో చెవులను

# క్లీన్ చేయకూడదా..?






చెవుల్లో పేరుకుపోయే గులిమి తీసేందుకు చాలా మంది కాటన్ బడ్స్ వాడుతారు. అయితే ఇవి వాడడం హానికరమని వైద్యులు చెబుతున్నారు. ఇంగ్లండ్‌లోనైతే కాటన్ బడ్స్ వాడడం వల్ల ఇన్‌ఫెక్షన్‌కు గురై ఏటా 7వేల మంది చెవి సంబంధిత అనారోగ్యాల బారిన పడుతున్నారని అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. మరి కాటన్ బడ్స్ వాడకపోతే చెవులను శుభ్రం చేసుకునేది ఎలా..? అంటే.. అందుకు పరిష్కారం ఇదిగో..!

చెవుల్లో గులిమి ఏర్పడడం అనేది ఓ సహజసిద్ధమైన ప్రక్రియ. చెవిలో అంతర్గతంగా ఉండే కొన్ని గ్రంథులు గులిమిని స్రవిస్తాయి. ఇది సాధారణ స్థాయిలో ఉంటే మనకు దాంతో కలిగే అనారోగ్యం ఏమీ ఉండదు. గులిమిలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక వ్యవస్థకు సహకరిస్తాయి. దీంతోపాటు చెవులను శుభ్రంగా ఉంచడం కోసం కూడా గులిమి తయారవుతుంది. చెవిలో తయారయ్యే గులిమి సహజంగా కొన్ని రోజులకు దానంతట అదే పోతుంది. అంతేకానీ దాన్ని తీయడం కోసం కాటన్ బడ్స్‌ను వాడకూడదని చెబుతున్నారు వైద్యులు. అయితే తప్పకుండా చెవులను క్లీన్ చేసుకోవాలి అని అనుకుంటే అందుకు కింద చెప్పిన పద్ధతిని పాటించాలి.

1 టీస్పూన్ ఉప్పును తీసుకుని 1/2 కప్ గోరు వెచ్చని నీటిలో కలపాలి. చెవుల్లో పెట్టుకునే దూదిని కొద్దిగా తీసుకుని ఆ మిశ్రమంలో నానబెట్టాలి. అనంతరం ఆ దూదిని తీసి సమస్య ఉన్న చెవిని పై వైపుకు వచ్చేలా తలను ఓ వైపుకు వంచి ఆ చెవిలో దూదిని పిండాలి. అందులో నుంచి కొంత ద్రవం చుక్కలు చుక్కలుగా చెవిలో పడుతుంది. తరువాత చెవిని 3 నుంచి 5 నిమిషాల పాటు అలాగే వంచి ఉంచాలి. సమయం గడిచాక తలను మరో వైపుకు వంచితే ఆ ద్రవం చుక్కలు చెవి గుండా బయటకు వస్తాయి. అనంతరం చెవులను నీటితో శుభ్ర పరుచుకోవాలి. ఇలా చేస్తే అధికంగా ఉన్న గులిమి పోతుంది. అయితే పైన చెప్పిన విధంగా ఉప్పు ద్రవమే కాకుండా దాని స్థానంలో బేబీ ఆయిల్, మినరల్ ఆయిల్ వంటివి వాడుకోవచ్చు. కానీ వాటి వలన ఎలాంటి అలర్జీలు లేకపోతేనే వాటిని ట్రై చేయాలి. లేదంటే ఉప్పు నీటినే వాడాల్సి ఉంటుంది.


# షాంపూతో తలస్నానం మంచిదేనా?



జుట్టు వత్తుగా ఉండాలని..ఆకర్షణీయంగా కనిపించాలని..అందరి దృష్టి తమ మీదనే ఉండాలని తహతహలాడుతుంటారు. కానీ కేశాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారు. ఇందుకు మార్కెట్లో దొరికే ఏవో ఒక షాంపూలు పెట్టుకుని స్నానం చేసేస్తుంటారు. మంచి షాంపూను ఎన్నుకోవడం తెలియని వారికి కొన్ని చిట్కాలు... కురులు ఆరోగ్యంగా ఉండాలంటే షాంపూలే వాడకుండా వాటితో పాటు కండీషనర్లు కూడా వాడాలి. మొదటిసారి షాంపూతో తల కడిగితే మురికి పూర్తిగా పోతుంది. రెండోసారి షాంపూ వాడినప్పుడు తలలో ఉన్న నూనె పొర తొలగిపోతుంది. ప్రతి రోజు తలస్నానం చేయాలి. కుదరనిపక్షంలో వారంలో కనీసం రెండు సార్లైనా చేయాలి. అప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. షాం పూలు కొనేముందు వాటిపై రాసి ఉన్న వివరాలను చదివితే పి.హెచ్ శాతాని గుర్తించవచ్చు. ఔషధ గుణాలనున్న షాంపూల్లోనూ పి.హెచ్. శాతం లభిస్తుంది. కాబట్టి వీటిని ఎంచుకోవచ్చు. యాసిడ్, బేసిక్, న్యూట్రల్ వంటి రకాల్లో షాంపూలు లభిస్తాయి. బేసిక్ రకాలన్నీ గాఢత ఎక్కువగా ఉన్న షాంపూలని తెలుసుకోవాలి. వీటిని ఎంత తక్కువ వాడితే అంత మంచిది. పి.హెచ్. శాతాన్ని బట్టి షాం పూలను ఎంచుకోవాల్సి ఉంటుంది. పి.హెచ్ శాతం 5.5 ఉన్న షాంపూ లను మాత్రమే వాడాలి. ఈ షాంపూలను వాడడం వల్ల చుండ్రు సమస్య తగ్గే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్లుగా వాడుతున్నాం కదా! వాటిని వాడటంలో ఇంకా తప్పులు చేస్తామా అనిపించవచ్చు. కానీ, నిజాలు తెలిసే దాకా కొన్ని తప్పులు అలా కొనసాగుతూనే ఉంటాయి. అందువల్ల ఇంకా దొర్లుతున్నాయేమో ఒకసారి చెక్ చేసుకోవడం మేలు... మార్కెట్లో ఎన్నో రకాల షాంపూలు దొరుకుతుంటాయి. కానీ, వాటిల్లో ఏవి తలకు బాగా సరిపోతాయో తెలుసుకుని వాడటం శ్రేయస్కరం. ప్రత్యేకించి డ్రై, ఆయిలీ, బ్రిటిల్ వీటిల్లో మీ జుత్తు ఏరకానికి సంబంధించిందో మీరు తెలుసుకోవాలి. వాటికి ఏ రకం షాంపూ వాడాలో అవసరమైతే హెయిర్ స్టైలిస్ట్‌ను గానీ, ట్రికాలజిస్టును గానీ ఒకసారి కలవడం మేలు.షాంపూ కమ్ కండీషనర్‌లను మీరు వాడకపోవడమే మంచిది. ఎందుకంటే షాంపూ, కండీషనర్ ఒకే దాంట్లో ఉండడం వల్ల ఏ ప్రయోజనమూ రాదు. వాటిని మానేస్తే, తల ఆరోగ్యానికే కాకుండా అనవసరమైన ఖర్చు కూడా తగ్గుతుంది. ఏ ఒకే రకం షాంపూనూ ఎల్లకాలం వాడకూడదు. అలా వాడటం వల్ల తల మీద ఒక మార్పు వచ్చి ఆ షాంపూ పనిచేయకుండా పోతుంది.షాంపూ వాడటానికి ముందు జుత్తు ఆరి ఉండాలి. లేదంటే అందులోని అంశాలు మీ జుత్తుమీద పనిచేయలేకపోతాయి. దీని కోసం షవర్ కింద రెండు మూడు నిమిషాలు ఉండాలి.

వెంట్రుక చివర్లే కాకుండా వాటి కుదుర్ల మీద కూడా పనిచేయడం షాంపూల ఉద్దేశం. అందువల్ల షవర్ కింద ఉన్నప్పుడు జుత్తు చివర్లతో పాటు వాటి కుదుర్ల దాకా శుభ్రమయ్యేలా చేసుకోవాలి. రోజూ కాకుండా రెండు రోజులకు ఒకసారి మాత్రమే షాంపూను వాడాలి. ఒకవేళ జుత్తు జిగటగా ఉందనిపిస్తే స్వల్పంగా డ్రై షాంపూను వాడవచ్చు. దీనివల్ల జుత్తు ఆకర్షణీయంగా మారుతుంది కూడా.

# చిగుళ్ల వ్యాధి.. లక్షణాలు.. చికిత్స




మన దేశంలోని చాలామంది లో చిగుళ్ల జబ్బులతో బాధపడే వారు ఎక్కువ. ఈ చిగుళ్ల వ్యా ధులు ముదిరిపోయి, సమస్య పంటి ఎముక వరకూ వ్యాపిస్తే గానీ సాధారణంగా నొప్పి ఉండదు. అందుకే చిగుళ్ల వ్యాధులను గుర్తించడం అంత తేలిగ్గా సాధ్యంకాదు. అవగాహన కూడా తక్కువే. కొన్ని ప్రాథమిక లక్షణాలు ఉన్నప్పుడు చిగుళ్ల వ్యాధి ఉన్నట్లు గుర్తించి దాన్ని సరిచేసుకోవాలి. చిగు ళ్ల వ్యాధిలో రెండు దశలు ఉంటాయి అవి.

**జింజివైటిస్:**

ఈ దశలో చిగుళ్ల జబ్బు తీవ్రత అంతగా ఉండదు. చిగుళ్లు ఎర్రగా వాచి ఉంటాయి. ముట్టుకుంటే జివ్వుమంటాయి. బ్రష్ చేసు కున్నప్పుడు రక్తస్రావం కావచ్చు. అయితే మన దేశంలో సాధారణంగా ఏదో కారణంవల్లగానీ, బ్రష్ చేసుకునే సమయంలో ప్రతి ఐదుగురిల ముగ్గురికి రక్తస్రావం ఉంటుంది. పైగా జింజివైటిస్‌ల నొప్పి ఉండదు. ఈ కారణాలవల్ల చాలా సందర్భాల్లో ఏళ్ల తరబడి ఈ వ్యాధిని గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అందువల్ల సాధారణంగా దంతవైద్యులను కలిసినప్పుడు ఈ వ్యాధి బయటపడుతుంది.

**పెరియోడాంటైటిస్:**

ఈ దశలో ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉండి చిగుళ్లలో పుండ్లు ఏర్పడటం, దంతాలు దూరంగా జరిగిపోవడం, దంతాల మధ్య సందులు పెరగడం జరుగుతాయి. దీంతో శాశ్వత దంతాలు వదులుకావడం, ఊడిపో వడం కూడా జరుగవచ్చు. దంతం ఎముక వరకు వ్యాధి పాకడం వల్ల జింజివైటిస్ అన్న చిన్న సమస్య పెరియోడాంటైటిస్ దశకు చేరుకుంటుంది. కొద్దిపాటి ముందుజాగ్రత్త లతో జింజివైటిస్ దశ, పెరియోడాంటైటిస్ దశలోకి మారకుండా నివారించవచ్చు.

**వ్యాధిని గుర్తించడం (డయాగ్నోజ్) ఇలా:**

**నోటి దుర్వాసన..**

నోటి దుర్వాసన సమస్యను వైద్య పరిభాషల హెలిటోసిస్ అంటారు. దాదాపు 80 శాతానికిపైగా చిగుళ్ల వ్యాధి వల్లనే నటి దుర్వాసన వస్తుంటుంది. కేవలం 20శాతం మందిలో మాత్రమే ఇది అసిడిటీ, సైనసైటిస్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌వల్ల కావచ్చు. ఇది ఒక సాంఘిక సమస్య. సాధారణంగా దీనివల్ల కుటుంబ సభ్యులే ఎక్కువగా ఇబ్బందిపడ తారు. ఈ సమస్య కనిపించినప్పుడు చిగుళ్ల వ్యాధి ఉందేమనని అనుమానించి తప్పని సరిగా దంతవైద్యులను సంప్రదించాలి. పళ్లు వదులుకావడం అన్న బాహ్య లక్షణంతో, ఒక్కోసారి పళ్లు ఊడిపోవడంతో, ఎక్స్‌రే పరీక్షతో చిగుళ్లపై తీవ్రత ఏ మేరకు ఉందో గుర్తించవచ్చు.

**లక్షణాలు:**

సాధారణంగా చిగుళ్ల వ్యాధులను ఈ కింది లక్షణాలతో గుర్తించవచ్చు.

బ్రష్ చేసినప్పుడు, ఏదైనా గట్టి వస్తువును కొరికినప్పుడు చిగుళ్ల నంచి రక్తం కారడం. నోటిలో ఎక్కువగా లాలాజలం ఊరుతున్నట్లు అనిపించడం. చిగుళ్లు క్రమంగా తగ్గిపోతున్న ట్లుగా అనిపిస్తూ, అద్దంలో చూసుకున్నప్పుడు క్రమంగా దంతాలపై నుంచి చిగురు కిందికి దిగుతున్నట్లుగా అనిపిస్తుంది. చిగుళ్లపై బుడిపెల్లా వచ్చి, అక్కడ చీము పట్టడం. నోటి దుర్వాసన వస్తుండటం.

పళ్లమధ్య సందులు రావడం, దాంతో పంటి మధ్య దూరం పెరిగి తిన్న ఆహార పదార్థాలు అక్కడ ఇరుక్కుపోవడం, అందుకే తిన్న తర్వా తప్రతిసారీ పళ్ల మధ్య సందుల్లో ఆహార పదార్థాలు చేరుతున్నాయనే అంశాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా దంతవైత్యులతో పరీక్షలు చేయించుకోవడం అవసరం.


# వేడినీటి స్నానం ఎక్సర్‌సైజుతో సమానం

లండన్: రోజంతా పనిచేసి అలసిపోయి ఇంటికి రాగానే వేడి నీటితో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అలసట నుంచి శరీరం, ఒత్తిడి నుంచి మనసు ఉపశమనం పొందుతుంది. ఇవన్నీ మనకు తెలిసిన విషయాలే. కానీ వేడినీటితో స్నాన్నం.. చిన్నపాటి ఎక్సర్‌సైజుతో సమానమని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. అంతేకాదు.. ప్రతిరోజూ వేడినీటితో స్నానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉంటామని, రక్తపోటు, మధుమేహం వంటివి కూడా తగ్గుతాయంటున్నారు. 2,300 మందిపై పరిశోధన చేసి ఈ నిర్ణయానికి వచ్చారు. పరిశోధన కోసం ఎంపికచేసిన వారితో 30 నిమిషాలు బ్రిస్క్‌వాక్ చేయించారు. దీంతో వారిలో 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వేడినీటితో సంపూర్ణ స్నానం చేయమన్నారు.

ఈసారి కూడా 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. అంటే ఓ వేడి నీటి స్నానం.. 30 నిమిషాల బ్రిస్క్ వాకింగ్‌తో సమానమని తేల్చారు. అయితే అరగంట సైక్లింగ్ చేస్తే 630 కేలరీలు ఖర్చవుతాయని, వేడి నీటి స్నానంతో ఇంత పెద్దమొత్తంలో కేలరీలు ఖర్చు కాలేవని గుర్తించారు.

# ఆరిపోయిన లివర్ స్విచ్ వెలిగింది..!



వతీకాలేయం..

మన శరీరంలోని అన్ని అవయవాల్లోకీ పెద్దదీ, ప్రత్యేకమైనదీ. అందుకే రక్తసరఫరా విషయంలో కూడా మిగిలిన అన్ని శరీర భాగాలకు ఒకలా ఉంటే, కాలేయానికి మాత్రం ప్రత్యేకంగా ఉంటుంది. సాధారణంగా శరీర భాగాలన్నింటి నుంచి కార్బన్‌డయాక్సైడ్‌తో కూడిన రక్తం గుండెకు, అక్కడి నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. ఊపిరితిత్తుల్లో వాయుమార్పిడి ద్వారా కార్బన్‌డయాక్సైడ్ తొలగిపోయి, రక్తంలోకి ఆక్సిజన్ చేరుతుంది. ఈ ఆక్సిజన్‌యుత రక్తం తిరిగి గుండెకు చేరుతుంది. గుండె దీన్ని అన్ని శరీర భాగాలకు సరఫరా చేస్తుంది. శరీరంలో కింది వైపు ఉన్న అవయవాలన్నింటి నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావా అనే అతి పెద్ద సిర గుండెకు రక్తాన్ని తీసుకువస్తుంది. అయితే జీర్ణ వ్యవస్థకు చెందిన అవయవాల నుంచి రక్తం కాలేయానికి కూడా సరఫరా అవుతుంది. ఆహారం జీర్ణం అయిన తరువాత రక్తం నుంచి పోషకాలను గ్రహించడానికి అది కాలేయానికి వెళుతుంది. ఇలా జీర్ణవ్యవస్థ నుంచి కాలేయానికి రక్తం సరఫరా అయ్యే మార్గాన్ని పోర్టల్ మార్గం అనీ, ఆ రక్తనాళాన్ని పోర్టల్ సిర అనీ అంటారు. ఇందులో తక్కువగా అంటే దాదాపు 60 శాతం మాత్రమే ఆక్సిజన్ ఉంటుంది. అదేవిధంగా గుండె నుంచి హెపాటిక్ ధమని ద్వారా 98 శాతం ఆక్సిజన్‌ను కలిగివున్న రక్తం కాలేయానికి సరఫరా అవుతుంది.


సాధారణంగా ఏ కారణం వల్లనైనా పోర్టల్ సిర మార్గంలో ఎక్కడైనా రక్తంలో అడ్డంకులు ఏర్పడితే, మందుల ద్వారా వాటిని తొలగించి, అవసరమైన సర్జరీ చేసేస్తారు. కాని పైన చెప్పిన పేషెంటు విషయంలో ఈ అడ్డంకు పోర్టల్ సిరలో ఎక్కడో ఒకచోట అని కాకుండా మొత్తం పోర్టల్ మార్గం బ్లాక్ అయిపోయింది. దీన్ని పోర్టో - మీసెంట్రిక్ థ్రాంబోసిస్ అంటారు. దాంతో కాలేయానికి రక్తసరఫరా ఆగిపోయింది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిలో కాలేయ మార్పిడి చేయడం దాదాపు అసాధ్యం. విజయవంతం అయ్యే అవకాశం దాదాపుగా ఉండదనే చెప్పాలి. సాధారణ స్థితిలో పేగుల నుంచి రక్తం పోర్టల్ సిర ద్వారా కాలేయాన్ని చేరుతుంది. అదేవిధంగా మిగిలిన శరీర భాగాల నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావా ద్వారా గుండెకు చేరుతుంది. ఇక్కడ ఈ రెండు మార్గాలకు మధ్య బ్రిడ్జ్ వేశారన్నమాట. అంటే కాలేయానికి, ఇన్‌ఫీరియర్ వీనకావాకి మధ్యలో ఒక బైపాస్ నాళాన్ని నిర్మించారు. దాంతో రక్తం పేగుల నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావాకి, దాని నుంచి గుండెకు, తరువాత గుండె నుంచి కాలేయానికి చేరేలా రూపొందించారు. దీన్నే కావల్ ట్రాన్స్‌పాజిషన్ లేదా కావల్ స్విచ్ ఆపరేషన్‌గా వ్యవహరిస్తారు. పదమూడున్నర గంటల సుదీర్ఘ శ్రమ అనంతరం ఆపరేషన్ సక్సెస్ అయింది. కాలేయ మార్పిడి చేసినప్పటికీ కొత్త కాలేయానికి రక్త సరఫరాలో అంతరాయం లేకపోవడంతో పదిరోజుల్లో రోగి కోలుకునేందుకు వీలయింది. ఎన్ని ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినా, ఇలాంటి సంక్లిష్టమైన, సవాలుతో కూడిన కేసు ఇదే మొదటిసారి. ఊపితిత్తులు బలహీనంగా ఉన్నప్పటికీ, వెంటిలేటర్ మీద ఉన్న రోగి ఇలా లేచి తిరగడం ఈ ఆధునిక చికిత్స ఫలితమేనంటారు ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ టామ్ చెరియన్. సిర్రోసిస్‌తో కాలేయం దెబ్బతిన్నది. కాలేయ మార్పిడి తప్ప గత్యంతరం లేదు.

కాలేయ దాత కూడా అందుబాటులో ఉన్నారు. కాని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసే పరిస్థితి లేదు. బతికినన్నాళ్లూ బతుకుతాడు.. అంతేగాని కాలేయ మార్పిడితో మరింత ప్రమాదాన్ని తెచ్చిపెట్టలేం అన్నారు డాక్టర్లు. ఏ అవయవానికైనా రక్తసరఫరా సక్రమంగా ఉంటే ఏ చికిత్స అయినా సులువుగా చేయవచ్చు. కాని రక్త సరఫరాలోనే సమస్య ఉంటే..? ఈ సమస్యనే సవాలుగా తీసుకున్నారు డాక్టర్లు. రక్తసరఫరాలో అంతరాయం ఉన్న కాలేయానికి మొట్టమొదటిసారిగా కావల్ ట్రాన్స్‌పాజిషన్(స్విచ్) విధానంలో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు కేర్ హాస్పిటల్‌కి చెందిన డాక్టర్ టామ్ చెరియన్.

కాళ్లూచేతుల పైన రోమాలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్నారా? దీనిలో కూడా పాజిటివ్ చూడండి. ఇలా ఎక్కువ రోమాలున్నవాళ్లలో తెలివితేటలు, ఐక్యు లెవల్స్ ఎక్కువగా ఉంటాయట. ఒక దశ వచ్చేవరకు మన శరీరంలోని ప్రతి భాగం పెరుగుతూ ఉంటుంది.

యుక్తవయసు వచ్చిన తరువాత వీటి పెరుగుదల ఆగిపోతుంది. కాని చెవి, ముక్కు విషయంలో మాత్రం ఇలా జరగదు. వాటిలో పెరుగుదల ఆగిపోదు. వేళ్లపై ఉండే గుర్తులే (ఫింగర్ ప్రింట్స్) కాదు, నాలుక పైన కూడా టంగ్ ప్రింట్స్ కూడా ఒకరిని పోలి మరొకరికి ఉండవు. అదాదాపు 10 మిలియన్లకు పైగా వివిధ రకాలైన రంగుల షేడ్స్‌ను మన కళ్లు గుర్తించగలుగుతాయి. వాటిలో తేడా కనిపెట్టగలుగుతాయి. మన కన్ను డిజిటల్ కెమెరా లాంటిదే. ఇది 576 మెగా పిక్సెల్ సామర్థ్యాన్ని కలిగివుంది. మన శరీరంలో ఉండే బాక్టీరియా అన్నీ కలిపితే దాదాపు 4 పౌండ్ల బరువు తూగుతాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలున్నాయి.

# కాఫీతో గుండెకు చేటు



యాంత్రిక జీవితంలో కాస్తంత రిలీఫ్ కోసం దమ్ము (పొగ తాగడం) కొట్టడం, ఘుమఘుమలాడే ఓ మంచి కాఫీ లేదా టీ సేవించడం సహజంగా చేస్తుంటాం. ఈ రెండింటిలో పొగ వల్ల కలిగే హాని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అదేసమయంలో వెచ్చగా గొంతులోకి జారుతూ సేదతీర్చే కాఫీ సేవనంతో కాస్తంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా కొందరు వ్యక్తులు అల్పాహారం తీసుకున్న తర్వాత కాఫీ సేవిస్తుంటారు. అలాగే, రోజువారీ విధుల్లో భాగంగా కాస్తంత ఒత్తిడికి గురైనపుడు కూడా కాఫీని తాగుతుంటారు. వాస్తవానికి ఒక రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తీసుకునే కాఫీ ప్రియులు అదనంగా మరో కప్ తీసుకుంటే అనారోగ్యానికి ముప్పు తథ్యమని తాజాగా నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. కప్పుల కొద్దీ కాఫీ తాగే వారిలో కెఫీన్ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఇది రక్తపు పోటును పెంచుతుందని తద్వారా ధమనులు మొద్దుబారుతుందన్నారు.

పైపెచ్చు.. గుండె వేగాన్ని పెంచే ఒత్తిడి హార్మోన్ స్థాయిలను పెంచుతుందన్నారు. ఈ విషయం అమెరికాకు చెందిన హార్వర్డ్ మెడికల్ స్కూల్ నిపుణులు 400 మందిపై గుండెపోటు బాధితులపై జరిపిన సర్వేలో వెల్లడైనట్టు డైలీ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# తమలపాకూ ఓ ఔషధమే!

శరీరానికి తాంబూల సేవనం చాలా ఉపయోగకరమైనది. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ఎ విటమిన్. సి.విటమిన్ లు తమలపాకులో పుష్కలంగా వున్నాయి. తాంబూలం రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తమలపాకు ఔషధం లాంటిది. ఔషధాల మాదిరిగానే దీనినీ పరిమితంగానే వాడుకోవాలి. తాంబూలానికి పొగాకును కలిపి తింటే సబ్‌మ్యూకస్ ఫైబ్రోసిస్ వంటి ప్రమా దకరమైన నోటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.

సబ్‌మ్యూకస్ ఫైబ్రోసిస్ అనేది నోటి క్యా న్సర్‌కి ముందు స్థితి. సున్నంవల్ల ఆస్టియో పోరోసిస్ (ఎము కలు గుల్లబారటం) రాకుండా ఉంటుంది; తమలపాకు రసం సున్నంలోని క్యాల్షియంను శరీరాంతర్గత భాగాల్లోకి చేరవేస్తే తమల పాకుకు చేర్చి వక్కపొడి లాలాజలాన్ని విడుదలయ్యేలా చేసి అరుగుదలకు సహా యపడుతుంది. ఔషధంగా తమలపాకుని వాడుకోద లిస్తే, రసం పిండి 1-2 చెంచాల మోతాదులో తీసుకోవాలి. ప్రతి రోజూ 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడి నీళ్లతో తీసుకుంటే బోధ వ్యాధిలో చక్కని ఫలితం కనిపిస్తుంది.

ప్రతి రోజూ రెండు నెలలపాటు ఒక తమలపా కును పది గ్రాముల మిరియం గింజలను కలిపి తిని వెంటనే చన్నీళ్లు తాగుతుంటే స్థూలకాయులు సన్నగా నాజూగ్గా తయారవుతారు. స్వర్ణక్షీరి, విడం గాలు, ఇంగిలీకం, గంధకం, చక్రమర్ధ, చెంగల్వ కోష్టు, సింధూరం వీటిని ఉమ్మెత్త ఆకులతోనూ, వేప చెట్టు బెరడుతోనూ, తమలపాకుతోనూ కలిపి ముద్దగా నూరి చర్మంమీద లేపనం చేస్తే ఎగ్జిమా, తామర, దురదలు వంటి చర్మవ్యాధుల్లో ఉపశ మనం లభిస్తుంది.


తమలపాకు రసం, తేనె సమపాళ్లలో కలిపి కళ్లలో డ్రాప్స్‌గా వేసుకోవాలి. (వైద్య పర్యవేక్షణ అవసరం) తమలపాకు రసం, తులసి రసం, అల్లం రసం, మిరియాలు పొడి, తేనె లను కలిపి నాకిస్తే పిల్లల్లో జలుబు, దగ్గు తగ్గు తాయి.

చెవుల మీద తమలపాకులను వేసి కట్టుకుంటే తలలో చేరిన వాతం శాంతించి తల నొప్పి తగ్గుతుంది. తమలపాకు రసాన్ని పాలతో కలిపి తీసుకుంటే మహిళల్లో కనిపించే పిశాచ బాధలు, క్షణికావేశాలు తగ్గుతాయి.

# ఆది శంకరుని స్ఫూర్తితోనే పరివ్రాజకం

## - స్వామి స్వాత్మానందేంద్ర

## - అన్నవరం చేరిన హిందూ ధర్మ ప్రచార యాత్ర



అన్నవరం : విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర అన్నవరం పుణ్యక్షేత్రానికి చేరింది. ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి యాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం అనంతలక్ష్మి సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. సత్యదేవునికి శ్రీసూక్తం, పురుషసూక్త విధానంలో విశేష అర్చనలు నిర్వహించారు. అలాగే నీరాజన మంత్ర పుష్పాలను సమర్పించారు. అనంతరం సత్యనారాయణ స్వామి పాదుకలను దర్శించారు. స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామికి అన్నవరం దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలు చేశారు. సత్యనారాయణ మూర్తి ప్రసాదాన్ని సమర్పించారు. అన్నవరం పండితులకు స్వామీజీ ఆశీర్వచనం అందించారు. జగద్గురు శంకరాచార్య సాంప్రదాయాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం అనుసరిస్తోందని తెలిపారు. ఆయన మార్గంలోనే పరివ్రాజకం చేస్తున్నామని స్పష్టం చేసారు. అందులో భాగంగానే హిందూ ధర్మ ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు. అన్నవరం పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో హిందూ ధర్మ ప్రచార యాత్ర విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. స్వామీజీ హిందూ ధర్మ ప్రచార యాత్రకు అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్ శర్మ, ఈవో త్రినాథ్ స్వాగతం పలికారు

**గోశాలను సందర్శించిన స్వామీజీ..**

అన్నవరంలో రత్నగిరి దిగువన ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత ఉచ్ఛిష్ట గణపతి మహాకాళీ పీఠాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సందర్శించారు. పీఠం నిర్వహణలోని గోశాలకు వెళ్ళారు. కపిల గోవులతో పాటు మేలు జాతి ఆవులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. గోశాల నిర్వహణ తీరు బాగుందని నిర్వాహకులను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, దేవస్థానం పాలక మండలి సభ్యులు మరియు ఏసి రమేష్ బాబు, పిఆర్ఓ కొండల రావు, ఆలయ ఏఈవో కృష్ణారావు, సూపరిం టెండెంట్ లక్ష్మణస్వామి దేవస్థానం అధికారులు సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజేత టి.కల్పలతారెడ్డి



గేటర్ విశాఖ 14వ వార్డు కార్పొరేటర్‌గా గెలుపొందిన కటారి అనిల్ కుమార్ రాజును ఉత్తర నియోజక వర్గ పార్టీ కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏపి స్టేట్ నాగవంశం బి.సి. కార్పొరేషన్ డైరెక్టర్ అనురాధ శ్రీనివాస్

# జీవీఎంసీ కాంట్రాక్టర్ సమస్యలు పరిష్కరించండి

## - నూతన మేయర్ కు ఘనంగా సత్కారం



కార్పొరేషన్ : జీవీఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులందరము గోలగాని హరివెంకట కుమారి ని జీవీఎంసీ లో ఉన్న ఆమె ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛము ఇవ్వడము జరిగినది. మేయర్ తో పెండింగులో ఉన్న సాధారణ బిల్లులు గురించి, గ్రాంటుబిల్లుల గురించి చర్చించడము జరిగినది.

అనంతరము ఆమె సానుకూలంగా స్పందిస్తూ, అధికారులతో చర్చించి సమస్యలకు పరిష్కారము చూపుతామని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమములో అధ్యక్షులు వి సత్యనారా యణ, ప్రధానకార్యదర్శి గొంప చంద్రమౌళి, మరియు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 50 వ వార్డు అభివృద్ధికి కృషి చేయండి



మాధవధార : 50వ వార్డ్ కార్పొరేటర్ గా ఎన్నికైన వావిలపల్లి ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలసి తన గెలుపునకు ఎంతగానో సహకరించి, తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ గెలుపొందినందుకు వారిని అభినందిస్తూ 50వ వార్డు అభివృద్ధి మరియు సంక్షేమం కోసం పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవా లని చెప్పడం జరిగింది, అందుకోసం నా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ తో పాటు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# పార్లర్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డు వద్ద అంజన మహారాణి పార్లర్ ఓపినింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బను కట్ చేసి ఓపినింగ్ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో 44,43,25 వార్డు కార్పొరేటర్లు బానాల శ్రీనివాసరావు,ఉషశ్రీ,సారిపిల్లి గోవింద్, సేనాపతి అప్పారావు, వసంతల అప్పారావు, సతీష్,ఖాదర్,నవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు



అన్నవరం...... తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని.సీతారం దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్ లు పూర్ణకుంభ స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదము లు అందజేయగా ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును, స్వామివారి చిత్ర పటమును సమర్పించారు.

# ఉక్కు కో-ఆపరేటివ్ స్టోర్స్ సేవలు అభినందనీయం

## - సీ.ఎం.డి పి.కె.రథ్



గాజువాక : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ కన్సూమర్స్ కో - ఆపరేటివ్ స్టోర్స్ పాలకవర్గం గౌరవ సభ్యులకు మెరుగైన సేవలు అందించడం ఎంతో అభినందనీయమని స్టీల్ ప్లాంట్ సీ.ఎం.డి పి.కె.రథ్ పేర్కొన్నారు. ఉక్కు కో - ఆపరేటివ్ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ను శుక్రవారం సీ.ఎం.డి పి.కె.రథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులకు మరిన్ని సేవలు విస్తరించే భాగంగా ఉక్కు కర్మాగారంలో హెచ్.పి.సీ.ఎల్ యాజమాన్యం సహకారంతో పెట్రోల్, డీజిల్ కన్స్యూమ్ లో పుంపును ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్ లు కె.సీ.దాస్, మహంతి, ఈ.డి.( వర్క్స్ ఇంచార్జ్) కె.వీ.విద్యా సాగర్, హెచ్ .పి.సీ.ఎల్ అధికారులు, స్టీల్ ప్లాంట్ సీ.ఐ.ఎస్.ఎఫ్ సీనియర్ కమాండెంట్ నిలేష్ కుమార్, పూర్వ ఈ.డి.(పి అండ్ ఐ ఆర్) దేబాశిష్ రాయ్, "సీ" ప్రధాన కార్యదర్శి పరమట సత్యనారాయణ, స్టోర్స్ మానేజ్మెంట్ నామినేషన్ డైరెక్టర్లు డి.వసంత రావు, వై.చంద్ర శేఖర్, స్టోర్స్ పీ.ఐ.సీ చైర్మన్ కె.పరంధామయ్య, యూజ్ నాయకులు అమ్మన్నతదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ముగిసిన జాతీయ బోసియా క్రీడలు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిద్యంలో గత రెండు రోజులుగా పారాబోసియా స్పోర్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో జరుగుతున్న 5వ బోసియా జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ముగిశాయి. దివ్యాంగ క్రీడాకారులను ప్రొత్సహించడానికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడలలో 18 రాష్ట్రాల నుంచి 109 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిధిగా హెచ్‌పిసిఎల్ జనరల్ మేనేజర్ కె.నగేష్ హజరై విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికేట్‌లు అందజేశారు.

దివ్యాంగులలో మానసిక ధైర్యాన్ని పెంచడానికి ఈ తరహ క్రీడలు ఉపయోగపడతాయన్నారు. బోసియా ఇండియా అధ్యక్షుడు జస్ప్రీత్ సింగ్ ధల్‌వాల్ మాట్లాడుతూ గీతంలో జరిగే జాతీయ క్రీడలలో ప్రతిభ చూపిన వారిని త్వరలో జరగనున్న అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారుల శారీరక వైకల్యం ఆధారంగా బిసి2,బిసి3, బిసి4 కేటగిరీలుగా ఈ క్రీడలను నిర్వహించినట్లు బోసియా ఇండియా కార్యదర్శి షిమిందర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ఈ క్రీడల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ పారాబోసియా అసోసియేషన్ సహకరిస్తోందని వారు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com